## ఆరోగ్య తెలంగాణలో కరీంనగర్ జిల్లా ముందుండాలి



2లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13, జూన్ 2023 | 16 పేజీలు




2లో..

## పప్పు ధాన్యాల
# ధరల భారం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
ధరల పెరుగుదల సామాన్యుల నడ్డి విరుస్తుంది. కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని సంతోషిస్తున్న తరుణంలో కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం మోపుతున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని కూలీలు, కార్మికుల పరిస్థితి చెప్పనలవి కాకుండా ఉంది.

పెరిగిన వాడకం - తగ్గిన దిగుబడి

వంటల్లో పప్పు ధాన్యాలు అంతర్భాగం

ప్రోటీన్లతో నిండిన పప్పు ధాన్యాలు

## కేంద్రంలో మోడీ ప్రగతి, అభివృద్ధి
# గడపగడపకూ చేరాలి



2లో...

**మల్యాల, ప్రభాత వార్త:**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రజలకు అందుతున్నాయని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమి లేదని కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్ అన్నారు. సోమవారం మల్యాల మండలం ముత్యంపేటలో జరిగిన బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ తో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకుముందు ఆయన మల్యాలలో రేషన్ షాపు వద్ద జాతీయ ప్రజా పంపిణీ కార్యక్రమంలో అందిస్తున్న బియ్యం లబ్ధిదారులకు అందజేశారు.

మల్యాలలో రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ తో కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్

## పారదర్శకంగా ఈవిఎం యంత్రాల
# ఎఫ్ఎల్‌సి నిర్వహణ



2లో...

## వెజ్ మార్కెట్‌లను
# ప్రారంభానికి సిద్ధం చేయాలి

2 లో..

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త :**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న నిర్మాణ, సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్‌తో కలిసి వేములవాడ మున్సిపాలిటీ అధికారులతో అభివృద్ధి పనుల ప్రారంభానికి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

# కేంద్రంలో మోడీ ప్రగతి, అభివృద్ధి ప్రతి గడపగడపకు చేరాలి

**మొదటి పేజి తురువాయి..**

వన్ నేషన్ వన్ రేషన్ ద్వారా దేశవ్యాప్తంగా పేద ప్రజలందరికి మోదీ ప్రభుత్వం బియ్యం అందిస్తుందని, దేశ వ్యాప్తంగా 80వేల కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనేక పథకాల గురించి కార్యకర్తలు ప్రతి గడప గడపకు వెళ్ళి ప్రచార కరపత్రాలను అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కుటుంబ పాలన తప్ప ప్రజల ఆకాంక్ష నేరవేరలేదని అన్నారు. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి ఇంటికి వెళ్ళి కనీసం రోజుకి మూడు కుటుంబాలను తెలంగాణ బిజెపికి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లో చేర్పించి మోదీకీ థ్యాంక్స్ తెలుపాలని, ఈ కార్యక్రమాన్ని ఈనెల 30లోగా పూర్తి చేయాలని అన్నారు. 9 ఏళ్ళ మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి పై విస్తృతంగా ప్రతి గ్రామం ఇంటింటికి చేరాలని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలతో కాలం గడుపుతున్నారని ఆకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఇస్తామన్న 10000 ఒక్కరికి ఇవ్వలేదని, ప్రతి నియోజకవర్గంలో ఒక వెయ్యి మంది మేధావులను కలిసి ప్రగతిపై చర్చించేందుకు సమాయత్తం కావాలని అన్నారు. కేంద్రం చేపట్టిన ఇంద్రయోజన, గరీబ్ కళ్యాణ్ యోజన, ఉచిత బియ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఈజీఎస్ తో పాటు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పోలీసులకు ఇవ్వాల్సిన ప్రమోషన్లు, పోస్టింగులు సరెండర్ లీవ్ వంటి ఎన్నో బిల్లులను ఇవ్వకుండా బిజెపి నాయకులపై కేసులు పెట్టుకునే ప్రమోషన్లు, పోస్టింగులు ఇస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు.



రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే పోలీసులకు రావాల్సిన బకాయలన్ని చెల్లించడమే కాకుండా పోస్టింగులు, ప్రమోషన్ల ప్రక్రియ చేపడతామని అన్నారు. కమీషన్లు దండుకుని బెదిరింపులకు పాల్పడే వారిపై పోలీసులు తమ బాధ్యతను నిర్వహించాలని అన్నారు. దశాబ్ధి ఉత్సవాల్లో వందల కోట్లు ఖర్చు పెడుతున్న కేసీఆర్ దళితులకు ఇస్తామన్నా మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇవ్వకుండా నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్ని రాష్ట్రాలకు సమాన రీతిలో నిధులు, పథకాలను అందజేస్తుందని రాజకీయాలకు అతీతంగా మోదీ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యేలు బొడిగ శోభ, సుద్దాల దేవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, జనగాం రాములు, బొట్ల ప్రసాద్, గుండేటి గంగారం పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఎఫ్ఎల్సి నిర్వహణ

**మొదటి పేజి తురువాయి..**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**- ఈవిఎం యంత్రాల ఎఫ్ఎల్సిని ప్రారంభించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పారదర్శకంగా ఈవిఎం ఎఫ్ఎల్సి (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసిఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవిఎం మిషన్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ 15 మంది ఈసిఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ప్రతీ ఈవిఎం యంత్రంలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల పని తీరును పరిశీలించడం జరుగుతుందని, ఈవిఎం ఎఫ్ఎల్సిపై 3 రోజుఏల క్రితం అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని, సీజ్ చేసిన ఈవిఎం గోదాంను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో తెరిచామని కలెక్టర్ తెలిపారు. 1509 బ్యాలెట్ యూనిట్‌లను, 1179 కంట్రోల్ యూనిట్‌లను, 1270 వివి ప్యాట్‌లను ఫస్ట్ లెవల్ చెకింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చె క్ చేస్తామని అన్నారు. ఈవిఎంల ఎఫ్ఎల్సి నిర్వహణ కోసం వ్యవసాయ మార్కెట్ యార్డులో 15 మంది ఈసిఐఎల్ ఇంజనీర్లకు 15 టేబుల్స్ వేశామని, 40 విఆర్ఎలు, 30 డిప్యూటీ తహశీల్దార్లు, ఎక్స్‌టెన్షన్ అధికారులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈవిఎం యంత్రాల చెకింగ్ పూర్తయ్యే వరకు ప్రతీ రోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ నిర్వహించడం జరుగుతుందని, ఈవిఎం యంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవ రావు, ఈడిఎం కవిత, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులున్నారు.

## వెజ్ మార్కెట్‌లను ప్రారంభానికి సిద్ధం చేయాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అద్యాత్మికత ఉట్టిపడేలా కోటి రూపాయలతో నంది కమాన్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్నామని తెలిపారు. ప్లాజా ఏర్పాటు చేసి ప్రారంబానికి సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. 1 కోటి 98 లక్షల రూపాయలతో బ్రిడ్జి నుంచి వైకుంఠాదామం వరకు 330 మీటర్ల మేర నిర్మిస్తున్న మూలవాగు బండ్ నిర్మాణం, సుందరీకరణ పనులను ప్రారంబానికి సిద్దం చేయాలన్నారు. 31 లక్షల 60 వేల రూపాయలతో నిర్మిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ప్లాంట్ ట్రయల్ కూడ పూర్తయిందని ప్రారంబానికి సిద్దంగా ఉందని మున్సిపల్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. 2 కోట్ల 37 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుంచి మల్లారం జంక్షన్ వరకు, కోరుట్ల బస్టాండ్ నుంచి బీమేశ్వర గార్డెన్స్ వరకు చేపడుతున్న ఫుట్ పాత్ పనుల పురోగతిపై ఆరా తీసిన కలెక్టర్ ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బద్దిపోచమ్మ, మినీ ట్యాంక్‌బండ్, శివార్చన స్టేజీ శంకుస్థాపన కోసం ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలు పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డిఈ తిరుపతి, ఏఈ నరసింహ, నర్మద తదితరులు పాల్గొన్నారు.



# పప్పు ధాన్యాల ధరల భారం

(మొదటి పేజీ తరువాయి..)

రోజు కూలీకి పోతే రూ. 400-500 ఇస్తారు. ఒక రోజు పని దొరికితే మరో రోజు దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు పేదలను పస్తులండే స్థితికి తీసుకువస్తున్నాయి. ధరలు పెరిగినప్పుడల్లా సామాన్య ప్రజలే ఆర్థిక భారం మోస్తున్నారు. భగవంతుడు మానవ జన్మను ఇచ్చినందుకు బతుకు జీవుడా అంటూ బతుకు బండి లాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులును అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉన్నట్లుండి పప్పులు, పల్లీల ధరలు కొండెక్కడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వంట నూనెల ధరలు తగ్గాయనుకుంటున్న తరుణంలో పప్పులు, పల్లీల ధరలు పెరగడం మరింత భారమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం రిటైల్ మార్కెట్‌లో కిలో కిందిపప్పు రూ. 120 ఉండగా ప్రస్తుతం రూ. 140కు పెరిగింది. మినపగుండ్ల ధర రూ. 120 నుండి 130కు, ఎర్రపప్పు రూ. 70 నుండి 100కు చేరింది. వేరుశెనగ కిలో రూ. 90 నుండి 120 వరకు పెరిగింది. సూపర్ మార్కెట్లు, ఆన్‌లైన్ షాపింగ్‌ల ద్వారా ప్యాకేజ్డ్ కందిపప్పు ధరలు కూడా పెరిగాయి. పప్పుల ధరలతో పాటు వేరుశెనగ నూనె ధర సైతం పెరిగింది. కొన్ని చోట్ల పప్పులు దొరకని పరిస్థితి ఏర్పడింది. పప్పు ధాన్యాల దిగుబడి తగ్గడం కారణంగానే ధరలు పెరిగాయంటున్నారు. దీంతో పప్పు ధాన్యాలు సరిపడా అందుబాటులో ఉండడం లేదు. పప్పు ధాన్యాల పంటల సాగు తగ్గడం మరో కారణంగా చెబుతున్నారు. పప్పు ధాన్యాలు సాగు చేయాలంటే శ్రమతో కూడుకున్నది. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. దీంతో పప్పు ధాన్యాల పంటల సాగు తగ్గి దిగుబడి తగ్గిపోయి పప్పుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా పప్పుల ధరలకు రెక్కలు వచ్చాయి. ధరలను నియంత్రించడంలో పాలకులు కూడా ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పప్పు ధాన్యాల దిగుబడిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించాలంటున్నారు. భారతీయ వంటకాల్లో పప్పు ధాన్యాలు అంతర్భాగం. ఆరోగ్యపరమైన భోజనంలో కీలకం. పప్పు మంచి నాణ్యమైన ప్లాంట్ ప్రోటీన్‌తో నిండి ఉంటుంది. పోషక ప్రొఫైల్ కలిగి ఉంది. కంది పప్పును సాధారణంగా పప్పు, సాంబార్ రసం, సూప్, దాల్ హల్వా తయారు చేయడంలో ఉపయోగిస్తారు. కందిపప్పులో బి విటమిన్లు ఉంటాయి. ఇనుము నిల్వను కంది పప్పు పెంచుతుంది. వేరుశెనగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వేరుశెనగలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వేరుశెనగలో ఆలివ్ ఆయిల్‌లో ఉండే ఓలిక్ యాసిడ్ ఉంటుంది. శరీరంలోని కణాలకు నష్టం కలగకుండా చూస్తుంది. వేరుశెనగను వాడడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. ప్రజలకు మంచి ప్రయోజనాలను కలిగిస్తున్న వేరుశెనగ కందిపప్పు తదితర పప్పు ధాన్యాల ధరలు పెరగడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

## రాష్ట్రంలో అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించుకున్నాం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాల్లో పూర్వ పురోభివృద్ధి సాధించు కున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ధర్మపురి మండల కేంద్రంలో మంగళవారం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని,చాలా కుటుంబాలకు ఒకటి రెండు కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ధర్మపురి అభివృద్ధి కోసం రూ.50 కోట్లు నిధులు మంజూరుకాగా దేవస్థానం అభివృద్ధి కోసం రూ.100 కోట్లు నిధులు మంజూరయ్యాయని,అభివృద్ధి పనులు జరుగుతున్నవని ప్రజలు చూస్తున్నారని మరో 6 నుండి 8 నెలల్లో పనులన్నీ పూర్తి అవుతాయని అన్నారు.రెండు రోజుల క్రితం చెరువుల పండుగ నిర్వహించడం జరిగిందని,ఎక్కడికి వెళ్లినా ప్రజలందరూ ఉత్సవాల్లో పాల్గొంటూ,సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష,ఎస్పీ బాస్కర్,ప్రజాప్రతినిధులతో కలిసి జెండా ఊపి 2కెరన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నంది చౌరస్తా వద్ద హైమాస్ లైట్స్ నిర్మాణం కోసం శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్,స్థానిక సీఐ కోటేశ్వర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, తాహశీల్దార్ వెంకటేష్,స్థానిక ఎస్సై కిరణ్‌కుమార్, ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణలో కరీంనగర్ జిల్లా ముందుండాలి

**మొదటి పేజి తురువాయి..**

**- రన్ చేద్దాం ఫిట్నెస్‌గా ఉందాం - కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ 2కే రన్**

**- జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** యువత ఫిట్నెస్‌గా ఉండి తెలంగాణలో కరీంనగర్ జిల్లా ఆరోగ్యపరంగా ముందుండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం కరీంనగరన కమీషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన 2కే రన్‌ను ఆయన పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బరాయుడుతో కలిసి జెండా ఊపి 2కే రన్‌ను అంబేద్కర్ స్టేడియం వద్ద ప్రారంభించారు. ఈ 2కే రన్ అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభమై తిరుమలనగర్ చౌరస్తా, భగత్‌నగర్ - కలెక్టరేట్ -ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంది. క్రీడా జ్యోతిని చేతబూని అధికారులు, వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ మాట్లాడుతూ .. కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన సురక్ష దినోత్సవం కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని చెప్పారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుండి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ .. దశాబ్ధి ఉత్సవ కార్యక్రమాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతు న్నాయన్నారు. అభివృద్ధిని చాటుతూ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధిలో ప్రభుత్వం ఎన్నో మైలురాళ్ళను అధిగమిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ అడిషనల్ కలెక్టర్‌లు గరిమా అగర్వాల్, శ్యాంప్రసాద్‌లాల్, డీసీపీలు ఎస్.శ్రీనివాస్, జి.చంద్రమోహన్, యం.భీంరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి పద్మావతి, అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న, డీవైఎస్‌వో రాజీవీరు, డీపీవో మీద బుచ్చయ్య, ఏసీపీలు తుల శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, మదన్‌లాల్, విజయసాధరి, కాశయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, సీ.ప్రతాప్, ఎస్ఐబీలు జీ.వెంకటేశ్వర్లు, సంతోష్‌కుమార్, పారా ఒలంపిక్స్ క్రీడాకారులు అంజనారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, టీఎన్‌జీవో ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 8 వరకు గిరిజనుల నుంచి సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జూలై 8 వరకు గిరిజనుల నుంచి సివిల్ సర్వీస్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.గంగారం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు గిరిజన అభ్యర్థులకు హైదరాబాద్‌లోనే గిరిజన ఐఎఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ అందించేందుకు జిల్లాలోని గిరిజన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. అభ్యర్థులకు ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం మూడు లక్షలకు మించరాదని, అభ్యర్థులు జులై 8 వరకు సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు సూచన వెబ్ సైట్‌లో కూడా అందుబాటులో ఉంటాయని, మరిన్ని వివరాలకు 6281766534ను అన్ని పని దినాలలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటలలోపు సంప్రదించాలని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను గడపగడపకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే సోమారపు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.




కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత 9 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరించాలని మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రామగుండం నియోజక వర్గ వివిధ మోర్చల ఇన్‌ఛార్జి మామిడి రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి అనుబంధ సంఘాలైన యువ మోర్చ, బిసి మోర్చ, మహిళా మోర్చ, ఎస్సీ మోర్చ, ఎస్టీ మోర్చ, మైనారిటీ మోర్చ నాయకులతో గోదావరిఖని శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు, స్టిక్కర్లను పంచుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పిడుగు క్రిష్ణ, భీమారపు సంపత్, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మాతంగి రేణుక, కామ విజయ్, మంచికట్ల బిక్షపతి, బద్రి దేవేందర్, మాదరబోయిన సమ్మయ్య, మల్లేష్ యాదవ్, మామిడి వీరేశం, బూడిద రమేష్, మామిడి సంపత్, అడ్డూరి రాజేష్, జనగామ సాగర్ తదితరులున్నారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసరా పెన్షన్‌ను పెంచుతూ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ సమక్షంలో వికలాంగులు సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఆత్మగౌరవంగా జీవించే విధంగా ఇప్పటికే వికలాంగులకు, వితంతువులను, వృద్ధులను ఆసరా పెన్షన్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారని, ఇప్పుడు ఆ పెన్షన్‌ను మరింత పెంచినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ రమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిమ్మతి రమేష్, మేరుగు రమేష్, తాండ్ర నర్సమ్మ, మధూకర్, భోగం మల్లేశ్వరీ శ్రీనివాస్ తదితరులున్నారు.

# జీవిత భీమా పేద కుటుంబాలకు కొండంత అండ

-- వంగల సునీతకు భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



జీవిత భీమా ప్రతి కుటుంబానికి ఎంతో ధీమా ఇస్తుందని, ప్రతి ఒక్కరు జీవిత భీమా తీసుకుని తమ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఓదెల మండలంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆవరణలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో భీమా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపురం గ్రామపంచాయితీ పరిధిలో గల రాయపేట గ్రామానికి చెందిన వంగల రాజిరెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఏడాదికి రూ. 32,703 చెల్లించి ఇన్సూరెన్స్ భీమా తీసుకున్నారు. కాగా ఇటీవల రాజిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ. 10 లక్షల 39 వేల 500 చెక్కుతో పాటు నామినికి 14 సంవత్సరాల పాటు ప్రతి నెల 4500 పింఛన్ పత్రాలను రాజిరెడ్డి భార్య వంగళ సునీతకు ఎమ్మెల్యే దాసరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..... భీమా చేసిన వ్యక్తి దురదృష్టవశాత్తు మరణిస్తే కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరు తమ కుటుంబ భద్రత కోసం జీవిత భీమా చేయించుకోవాలని సూచించారు. కేవలం 32 వేలు చెల్లించగా రాజిరెడ్డి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. 17 లక్షల 91 వేలు అందించడం ఎంతో అభినందనీయమని వారన్నారు. తాను కూడా ఒకప్పుడు నెంబర్ వన్ ఏజెంట్ నేనని ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం ఒక సామాజిక సేవా లాగానే భావించాలని, మీరు పాలసీ చేసిన వ్యక్తి దురదృష్టవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి మీరే గొప్ప వ్యక్తిగా ప్రత్యక్ష దేవుడిగా అగుపడతారన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఇంత మంది సేల్స్ ఆఫీసర్స్ డివోలుగా పనిచేస్తుండడం సంతోషదాయకమని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కునారపు రేణుకాదేవి, నూనేటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్, జడ్‌పిటిసి వంగళ తిరుపతి రెడ్డి, ఓదెల దేవస్థానం చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, సర్పంచులు ఒజ్జ కోమలత శ్రీనివాస్, గుండేటి మధు యాదవ్, బండ రవీందర్ రెడ్డి, ఓదెలు, ఎంపిటిసి లక్ష్మి చిన్న స్వామి, నాయకులు పోలోజు రమేష్, ఆలయ కమిటి డైరెక్టర్లు డాక్టర్ సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, బోడకుంట నరేష్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్ల నరేష్ యాదవ్, డిఎం చందా సతీష్, బిఎంలు వెంకట రాజం, గుర్రం శివ, డివోలు బుచ్చారావు, కుమారస్వామి, బాల శివ ప్రసాద్, వివేక్, రామారావు, శంకరాచారి, రవి, డివోలు, సేల్స్ ఆఫీసర్స్, ఎగ్జిక్యూటివ్స్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ వ్యవహార శైలిపై ప్రజాప్రతినిధుల అసహనం

- సర్వసభ్య సమావేశం బహిష్కరణ

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి తహశీల్దార్ వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. పాలకుర్తి తహశీల్దార్ సునీతకు ప్రజా ప్రతినిధులంటే గౌరవం లేదని, తమ పట్ల చులకన భావంతో వ్యవహరిస్తున్నారని ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో ఎంపిపి వ్యాళ్ళ అనసూయ రాంరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇష్టారాజ్యంగా, దురుసుగా వ్యవహరిస్తున్నారని వారు ఆక్రోశం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి కూడా రాకపోవడాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ఉంటుందని తాము భావిస్తామని, అలాంటి సమావేశానికి కూడా తహశీల్దార్ హాజరు కాకపోవడం దేనికి సంకేతమని వారు తమ ఆగ్రహాన్ని వెళ్లబుచ్చారు. తక్షణం తహశీల్దార్‌ను బదిలీ చేయాలని, ఇందుకు సంబంధించి సమావేశంలో తీర్మాణం చేయాలని ప్రజాప్రతినిధులు పట్టుబట్టారు. దీంతో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి తహశీల్దార్ సునీతకు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని సూచించినప్పటికీ తన ప్రతినిధిని పంపించానని, తనకు కార్యాలయంలో అత్యవసర పనులు ఉన్నందున రాలేకపోతున్నానని ఆమె తెలిపారు. అంతేగాకుండా మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పక్కా భవనాలు లేవని, ఇందుకు సంబంధించి స్థానిక శాసన సభ్యులు పక్కా భవనాల నిర్మాణానికి చొరవ తీసుకోవాలని తహశీల్దార్‌కు సూచించినప్పటికీ ఎలాంటి పురోగతి లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. సమావేశంలో నాయకులు తహశీల్దార్ వ్యవహార శైలిపై భీష్మించడంతో సమావేశాన్ని పదహారవ తారీఖు వాయిదా వేశారు. సమావేశంలో ఎంపిడిఓ లలిత, జీడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లెత్తుల శ్రీనివాస్, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, జీడినగర్ సర్పంచ్ రాజు నాయక్, మారెడుపల్లి సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, ఎంపిటిసి కుమార్ తదితరులున్నారు.

## దశాబ్ది వేడుకల పేర ప్రజాధనం దుర్వినియోగం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవతరణ దశాబ్ది వేడుకల పేర ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అన్నారు. టిఎల్‌పి ఆధ్వర్యంలో తెలంగాణ రన్ దినోత్సవం కాదు, తెలంగాణ బతుకు పరుగు దినోత్సవాన్ని గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రన్ దినోత్సవం పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుందని, ఇలాంటి దుబారా ఖర్చులు చేసి రాష్ట్రాన్ని 5లక్షల కోట్ల అప్పులతో ముంచివేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాదాసి సాయితేజ, భాజా వెంకటేష్, పైడి కుమారస్వామి, మోహన్ రెడ్డి, ఆశిష్, వంశీ, మోహన్, సుధీర్, రాజేందర్, రాజ్‌కుమార్, నరేందర , అఖిల్ వర్మ తదితరులున్నారు.

## గ్రామ దేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మద్ది తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండేలా దీవించాలని ఆయన గ్రామ దేవతలను వేడుకున్నారు. అనంతరం ఆయనను కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులున్నారు.



# ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

**సముద్రలింగాపురంలో కాంగ్రెస్ జెండా పండుగ**



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తొమ్మిది సంవత్సరాల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతీరేక విధానాలను అవలంభిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో స్థాపించిన ప్రభుత్వ సంస్థలను అమ్ముతూ ఈ దేశాన్ని అమ్మకానికి పెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ జెండా పండుగలో కెకె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా మాట్లాడుతూ కులాలు, మతాలు పేరు మీద రాజకీయాలు చేయడం తప్ప ఈ దేశానికి బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ౦ైతు విద్యార్థి, కార్మిక కర్షక వ్యతీరేక విధానాలకు అవలంభిస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తన సొంత ఎజెండాను కెసిఆర్ ముందుకు తీసుకెళ్తున్నారని ద్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ఇలాంటి పరిమాణామాలు రాజ్యాంగానికి హానికలిగే విధంగా ఉన్నాయని మండ పడ్డారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాలలో 5లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్‌దని ఆరోపించారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతీరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి నట్టంకట్టి ప్రజాస్వామిక పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత యువకులు, రైతులు, కర్షకులమీదనే ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, లచ్చయ్య, ప్రభాకర్, గంగి స్వామి, కిషన్‌గౌడ్, మేడ భాస్కర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని 1991పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వమించారు. ఈ సందర్భంగా చిన్ననాటి విద్యార్థులు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి రామకృష్ణ, మహేష్, శ్రీపతిరావు, ప్రకాష్, నవీన్, కోటేష్, రాజు, వెంకటేశ్, హరిప్రసాద్, రవి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ సభ్యుని రక్తదానం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని విజయ్ ఆస ్పత్రిలో చికిత్స పొందుతున్న మాదాపూర్ గ్రామానికి చెందిన వెల్లుల్ల రజిని, హారిక అనే రోగులకు అత్యవసరంగా రక్తం అవసమని తెలిపారు. రోగి బంధువులు ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజును సంప్రదించాడు. స్పందించిన నాగరాజు యువకుడు చిలుక హరీష్ రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన హరీష్‌ను ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులతో పాటూ సేవాదళ్ సభ్యులు అభినందిచారు.

# ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలి

**ఎస్సై మహేష్**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో తలపెట్టిన ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ఎస్సై మహేష్ కోరారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రదమ, ద్వీతీయ, తృతీయ బహుమతులు జాల్లా ఎస్పీ చేతుల మీదుగీ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి ముగ్గుల పోటీలలో మండలంలోని పలు గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి చేయుత

**పుస్తెమట్టెలు అందచేస్తున్న బిజెపి నాయకులు**

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన అలకుంట రాజు-లక్ష్మీ మేనకోడలు రాజేశ్వరి వివాహనికి తన వంతు సహాయంగా జిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ సోమవారం పుస్తెమట్టెలు, గాజులు, పట్టుచీర అందచేశారు. రాజేశ్వరి తల్లితండ్రులు ఇరువురు మృతిచెందగా మేనమామ రాజు పెంచి పెద్దచేసి పెళ్లి చేస్తున్న తరుణంలో తనవంతు కానుకగా సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబిసి కార్యదర్శి మేకార్తి శ్రీనివాస్, మైనార్గీ మండల శాఖ అధ్యక్షులు అన్వర్‌పాష, నాయకులు బోదాసు స్వామి, శనిగరం సర్వోత్తం, తోట్ల మల్లేశం, ఒరుగంటి ఎల్లయ్య, ఎర్ర భాస్కర్, గోగుల రాజు, బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ దొంగల అరెస్టు రిమాండ్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇరువురు వ్యక్తులను పట్టుకుని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా దొంగతనానికి పాల్పడిన కామారెడ్డి జిల్లా బీబీపేట మండలానికి చెందిన కుమ్మరి ఈశ్వరప్రసాద్, మర్రి దుర్గారావులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. వీరు గతంలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

# ఓదెల మండల యువకులకు షూస్ అందజేసిన ఎస్ఐ రామకృష్ణ

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లిలో పోలీస్ శాఖ 2 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఓదెల మండలంలోని అన్ని గ్రామాల యువకులకు 300 షూలు పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ అందజేశారు. ఎమ్మెల్యే దాసరి, పెద్దపల్లి ఏసిపి ఎస్ఐ రామకృష్ణ ను అభినందించారు. యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, యువకులు ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల వార్త

# యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలి : కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**విజయవంతంగా 2కే రన్**

*కోరుట్ల, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఎన్నోరకాల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల, మెట్‌పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డైమండ్ రెస్టారెంట్ నుండి నందీ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇస్తునా ్నరని, నిరుద్యోగులకు ఉద్యోగాలు సాధించేందకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత ్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తున్న ప్రజలకు, యువకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి 2కే రన్‌లో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అన ్నం లావణ్యఅనీల్, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్‌లతో పాటూ మెట్‌పల్లి సీఐ, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మేడిపల్లి, కథలాపూర్‌లు ఎస్సైలు, యువజన సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# జీవన భృతికై ఆన్లైన్ సర్వీసులు తెరుపించాలి



*కోరుట్ల, ప్రభాతవార్త*

బీడీ కార్మికుల జీవన భృతిపై ఆన్‌లైన్ సర్వీసులు తెరుపించాలని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమె ్మల్యే కామ్రేడ్ చాడ వెంకట్‌రెడ్డి, ఏఐటీయూసీ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు జీవన భృతి 2016వెంటనే అందించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సభలలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 2014జూన్ 2న ఉన్న కటాఫ్ డేటు ఎత్తివేసి పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులకు 2016లు జీవన్ భృతిని ఇస్తానని హామి ఇచ్చారన్నారు. అనంతరం కలెక్టర్ దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల్ల మల్లేశం, సుతారి రాములు, ముక్రం, శాంత, విశ్వనాథం, సురేష్, భూమేశ్వర్, కిరణ్, శ్రీనివాస్, దేవాదాస్, వెంకన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# బహిరంగ చర్చకు మేము కూడా వస్తాం

**మంత్రి కొప్పుల ఈశ్వర్-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల బహిరంగ చర్చకు సిద్ధం**

**ప్రజలను ఎవరు తప్పుద్రోవ పట్టిస్తున్నారో తేల్చాల్సిన సమయం, సందర్భం ఆసన్నమైంది.**

**తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల మధ్య జరుగనున్న బహిరంగ చర్చకు మేము కూడా సిద్ధమే అని తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ప్రకటించారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్,సోషల్ మీడియాలలో కొనసా గుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల ప్రతి సవాల్‌ను మేము కూడా స్వచ్ఛం దంగా స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. వీరిద్దరిలో ప్రజలను ఎవరు తప్పుద్రోవ పట్టిస్తున్నారో, ఎవరు మభ్య పెడుతున్నారో తేల్చాల్సిన బాధ్యత కూడా మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలపై ఉందన్నారు.ఈ విష యంలో వాస్తవాలను నిగ్గు తేల్చా ల్సిన సమయం,సందర్భం కూడా ఆసన్న మైందని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రిగా, జగిత్యాల జిల్లా మంత్రిగా, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు వహిస్తున్న కొప్పుల ఈశ్వర్ వెంటనే ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో గానీ,జిల్లా కేంద్రంలో గానీ వేదిక ఏర్పాటు చేసి అందరినీ ఆహ్వానించి,వీరిద్దరి మధ్య జరిగిన ఆరోపణలపై బహిరంగ చర్చ నిర్వ హించాలని చుక్క గంగారెడ్డి కోరారు.వేదిక ఏర్పాటు చేయా ల్సిన బాధ్యత సవాల్ విసిరిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌దేనని ఆయన సూచించారు అవకాశం ఇస్తే అన్ని విషయాలపై బహి రంగంగా చర్చించ డానికి తెలంగాణ జన సమితి సిద్ధంగా ఉందని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.

## పది రోజుల క్రితం వృద్ధుడు అదృశ్యం

**పోలీసులకు పిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఎండు మిరపకాయలు కొనుగోలు చేసి తీసుకువస్తానని వెళ్లిన వృద్ధుడు పది రోజులు గడిచిన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన ఎల్ల అంకిరెడ్డి (80) అనే వృద్ధుడు ఈనెల 3న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి రాగా గ్రామస్తులు ఎక్కడికి వెళ్తున్నారని వృద్ధుడిని అడుగగా ఎండు మిరప కాయలు తీసుకురావడానికి వెళ్తున్నానని చెప్పి నేటికి ఇంటికి రాక పోవడంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు.అంకిరెడ్డి కోసం బంధువులు, చుట్టూ ప్రక్కల గ్రామాలు,జగిత్యాల పట్టణంలో కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో వారం క్రితం పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు.జగిత్యాల నుండి ధర్మపురి రూట్, పెగడపల్లి నుండి మల్యాల,గొల్లపల్లి మీదుగా జగిత్యాల వరకు, కరీంనగర్,తదితర బంధవుల ఇళ్లల్లో అంకిరెడ్డి కోసం వెతికామని తెలిపారు. వృద్ధుడి మానసిక స్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ఆచూకీ ఎవరికైనా తెలిసిన 9441785156, 7893395553 అనే నంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మల్లేషం స్టడీ అకాడమీకి కంప్యూటర్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మల్లేషం ఐఎస్ ఐపిఎస్ అకాడమీ స్టడీ హాల్‌లో సోమవారం కంప్యూటర్ బహుమతి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.పట్టణంలోని మల్లేషం ఐఎఎస్,ఐపిఎస్ అకాడమీ స్టడీ హాల్‌లో కేవలం రూ.1600/-లతో ఒక సంవత్సరం స్టడీ హాల్ లైబ్రరీ మెంబర్‌షిప్ తీసుకొని క్రమం తప్పకుండా వచ్చి అన్ని నేర్చుకున్న వారికి ప్రతివారం కంప్యూటర్ బహుమతి ఇవ్వడం జరుగుతున్నది.దీని ముఖ్య ఉద్దేశ్యం,ఖాళీ సమయంలో పిల్లలు అనవసరంగా తిరుగకుండా ఏదో ఒకటి నేర్చుకునేలా చేయడం,ఇందులో 30 రకాల కోర్సులు నేర్పుతారు.ఈ కార్యక్రమంలో మల్లేషం ఐఎస్,ఐపిఎస్,అకాడమీ డైరెక్టర్ ఆది రమ,బిడిఏ సునిత,శారధ బిడియం,సుమన్ ఇంచార్జీ ఫెసిలిటీ,వినయ్,జయసింహ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేద హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ 3వ వార్డులో శ్రీవేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు అజయ్,కౌన్సిలర్లు క్యాదాసు నవీన్,కుసరి అనిల్,బొడ్ల జగదీష్,నాయకులు వల్లెపు మొగిలి,కత్రోజ్ గిరి,రంగు మహేష్,వంశిబాబు,రాజ్‌కుమార్,రాజేశ్వర్‌రెడ్డి,ఐఎంఎ సెక్రటరీ అజయ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ ఉన్నా బిడి కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

**బిడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**కలెక్టరేట్ ఎదుట తెలంగాణ బిడి వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



రాష్ట్రంలో బిడి పరిశ్రమ సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జీవనభృతిలో పిఎఫ్ నిబంధన లేకుండా అందరికీ జీవనభృతి అందించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు సామల మల్లేషం డిమాండ్ చేశారు.సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో బిడి కార్మికుల సమస్యలపై స్థానిక రామాలయం నుంచి ర్యాలీగా వెళ్లిన బిడి కార్మికులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.తమ డిమాండ్లను అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు సామల మల్లేషంలు మద్దతు తెలిపారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని లక్షలాది మంది బిడి కార్మికుల పొట్ట కొట్టే పనులను చేపట్టిందన్నారు.కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్న బిడి పరిశ్రమపై 28 శాతం జిఎస్టీని విధించి బిడి పరిశ్రమ ఖాయిల పడేలా చేసింద న్నారు.తక్షణమే కేంద్రం కుటీర పరిశ్రమగా బిడి పరిశ్రమ గుర్తించి జిఎస్టీని ఎత్తివేయాలని కోరారు. అలాగే జగిత్యాల జిల్లాలో బిడి కార్మికులు అత్య ధికంగా ఉన్నారని వీరి సంక్షేమానికి ఈఎస్‌ఐ ఆసుపత్రిని నిర్మించాలని చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2014 కటాఫ్‌ను ఎత్తివేసి పిఎఫ్ ఉన్నా బిడి కార్మికులకు జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారు.ఏడేండ్లు గడుస్తున్నా హామీ నెరవేరలేదన్నారు.గృహలక్ష్మి పథకం కింద స్వంత జాగా కలిగిన బిడి కార్మికులందరికీ మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని ముఖ్యం కోరారు.కేంద్ర పిఎఫ్ సంస్థ నుంచి రాజీనామా చేసిన బిడి కార్మికులకు ఆరు వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. సత్వరమే బిడి కార్మికుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్క రించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముఖ్యం కోరారు.ఈ కార్యక్రమంలో బిడి వర్కర్స్ రాష్ట్ర నాయకులు సూతారి రాములు, కొక్కుల శాంత, ఇరుగురాల భుమేశ్వర్, కిరణ్, అఖిల్, ధర్మయ్య,రాజలింగు,అక్రమ్,శ్రీను,అందే



రామయ్య, మహేష్,బిడి టేకేదారుల సంఘం నాయకులు వెంకన్న,వెన్న సురేష్,చెన్న విశ్వనా థంతో పాటు వందలాదిగా బిడి కార్మికులు పాల్గొన్నారు.

## నవదుర్గ అమ్మవారి ఆలయంలో ఘనంగా పారాయణం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాలలోని గోవింద్‌పల్లి మోతె శివారు ప్రాంతం నవదుర్గా నగర్‌లో నిర్మించబడిన నవదుర్గ అమ్మవారి స్వస్థానంలో స్థాపింపబడిన నవదుర్గా పీఠం వద్ద ఆరు రోజుల పాటుజరుప తలపెట్టిన అఖండ శ్రీ లలితా సహస్రనామ పారాయణం సోమవారం నాలుగో రోజుకు చేరింది.వందలాది మంది భక్తులు పిప్పల వారీగా పీఠం వద్దకు చేరుకొని సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేస్తున్నారు.ఈ సామూహిక లలితా సహస్ర పారాయణం ప్రభావం వల్ల అతి త్వరలోనే ఆలయం పూర్తవుతుందని,నిర్వాహకులు తెలిపారు.ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శోభతో విర జిల్లుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.ఈనాటి కార్యక్రమంలో ఆలయ కార్యకర్తలు నిర్వాహకులు మాతలు,భక్తులు పాల్గొన్నారు.



## బిసి కులాలన్నింటికి లక్ష మంజూరు వర్తింపజేయాలి


**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం బిసి చేతివృత్తుల వారికి 100 శాతం మాఫీతో లక్ష రూపాయల మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణగౌడ్ అన్నారు.కానీ జాతీయ స్థాయిలో అగ్రవర్ణాల పేదలకి రిజర్వేషన్ కల్పించినట్లుగా,బిసిల్లో కులాల్లోని బీదలను గుర్తించి లబ్దిదారులందరికీ కూడా లక్ష రూపాయలు పథకం మంజూరు చేయడానికి ప్రకటన చేయాలని అన్నారు.చేతివృత్తుల పథకం ధరఖాస్తు గడువు తేదిని పొడగించి,14 కులాలకే కాకుండా మిగితా బిసి కులాలకు కూడా ఈ పథకం వర్తింపజేయాలని అన్నారు.అలాగే బిసి బంధు పథకం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త



# కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసే సమయం ఆసన్నమైందని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో గ్రామ కమిటీలు యూత్ కమిటీలు మహిళా కమిటీలను ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు గ్రామ అధ్యక్షునిగా సింగిరెడ్డి రాం చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కవ్వంపల్లి స్వామి, ముంజంపల్లి మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా బండ రమేష్,ప్రచార కార్యదర్శిగా భోగే సతీష్, కార్యదర్శిగా బుర్ర గణేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లుగా కోటా శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా బుర్ర అజయ్,యశల శివ,ప్రధాన కార్యదర్శిగా ఎండి షకిల్,ప్రచార కార్యదర్శిగా కోడూరి సాయి,కార్యదర్శిగా ముంజంపల్లి మల్లేష్,మహిళా గ్రామకమిటీ అధ్యక్షురాలుగా వెంగళదాస్ మమత, ఉపాధ్యక్షురాలుగా ముంజంపల్లి మంగ,ప్రధాన కార్య దర్శిగా ముంజంపల్లి కనుకమ్మ,సభ్యులు



కోడూరు ఆంజనేయులు,న్యాతరి భూమ య్య, ముంజంపల్లి చంద్ర య్య, ముంజంపల్లి సాయిలు, కుడుదుల తిరుపతి, బండ అశోక్,బావు సంపత్, మండల చిన్న గట్టయ్య, సత్తు రఘు, ముంజం ముత్యాలు, కవ్వం పల్లి రమణాయ్య, అడ్డ గుంట సంపత్‌లను నియ మించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోరుకంటి వెంకటేశ్వ రరావు,అమ్ముల శ్రీనివాస్,కెంశెట్టి విద్యా సాగర్,అమ్ముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇళ్ళ పట్టాల పంపిణీ విచారణలో అనర్హుల ఎంపిక

## -సరైన విచారణతో అర్హులను ఎంపిక చేయాలని కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

కొనరావుపేట గ్రామంలో సంబంధితా ధికారులతో ప్రభుత్వ ఇళ్ళ పట్టాల లబ్దిదారులలో సరైన విచారణతో అనర్హులను కాకుండా అర్హులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామస్థులు సోమవారం ఫిర్యాదు పత్రం చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇళ్ళ కొరకు అప్పటి ప్రభుత్వం 5.36గుంటల భూమి కొనుగోలు చేయగా అట్టి ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. కాగా త నెలలో కూడా ఇళ్ళ పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా గ్రామ పంచాయితీలో 211 మంది దరఖాస్తు చేసుకున్నామని ఈనెలలో రెవెన్యూ అధికారుల ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వ హించి 90మంది లబ్ది దారులను ఎంపిక చేసినట్లు తెలిపి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని కోరగా ఎంపిక చేసిన లబ్దిదారుల్లో అనర్హులు న్నారాని గ్రామ సభ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు మళ్ళీ సుమారు 100మంది దరఖాస్తుదారుల పేర్లు నమోదు చేసుకుని విచారణ జరపకుండానే పాత, కొత్త దరఖాస్తుదారుల్లో నుండి 115 మంది అర్హులని గుర్తించి వారికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకుని ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగే స్థలానికి వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో అనర్హులను కాకుండా అర్హులను గుర్తించి పట్టాలు ఇప్పించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే సరైన విచారణ చేపట్టి అర్హులను గుర్తించిన పిదపే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆర్డీఒను చేశారని తెలిపి పట్టాల పంపిణీ నిలిపివేశారు. ఇట్టి ప్రభుత్వ ఇళ్ళ పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులతో గతంలో కాకుండా సరైన విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళ పట్టాలు అందజేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మి, గడ్డం నర్సు, గడ్డం నడ్పిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన గాజుల నారాయణ కూతురు ఆశ్వినికి వివాహం నిశ్చయంగా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబం కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి పెళ్లికూతురికి ఆర్థిక సహాయంతో పాటు పెళ్లి చీర అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, ఉపసర్పంచ్ తిరుపతి,కెసిఆర్ సేవాదళ మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్,తోట శంకర్,రేవెల్ల సంపత్,రజిత,సంజీవ్,మానసలు పాల్గొన్నారు.

# టూ కే రన్‌కు వెళ్లిన యువత

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లిలో పోలీస్‌శాఖ నిర్వహించిన టుకే రన్‌కు జూలపల్లి,ఎలిగేడు మండలాల నుండి పెద్ద మొత్తంలో యువత తరలివెళ్లారు.జూలపల్లి ఎస్సై ఎ.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి మహంకాళి తిరుపతి,బిఆర్‌ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్,కానిస్టేబుల్ వేల్పుల సతీష్,వేల్పుల గట్టయ్య, బొల్లంతయ్య, వెంకటేష్, ప్రేమ్,ఇరుగురాల ఆంజనేయులు హరీష్, శ్రీనివాస్, కనకిరెడ్డి, రమేష్, రాములతో పాటు పలువురు తరలివెళ్లారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకుడు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గ్రామ శివారులో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన భార్య భర్తలు నివసిస్తుండగా ఆకస్మాత్తుగా అనారోగ్యంతో భార్య మృతి చెందగా అంత్యక్రియలకు డబ్బులు లేక బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిజెపి యువనాయకుడు నిశాంత్ కార్తీకేయ వెంటనే స్పందించి రూ.5వేలను ఆర్థికంగా సాయంగా పంపించగా మల్లాపూర్ మండల బిజెపి శ్రేణులు రూ.5వేలను బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంశీగౌడ్, మోహన్‌రెడ్డి, కంబాల విష్ణు, మహేంధర్‌రెడ్డి, పెనుకుల ఆశోక్, ముతిక్కల శ్రీకాంత్, నరేష్‌రాజు, తదితరులున్నారు.

# నర్సరీలో విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## -మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నర్సరీలో పనిచేసే సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని రేగుంట వార్డులో ఉన్న నర్సరీని మున్సిపల్ చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ నర్సరీలో గృహిణిలకు కావాలసిన పూల మొక్కలు, పండ్ల మొక్కలు పెంచాలని ఆదేశించారు. డివైడర్ల మధ్యలో పూల మొక్కలు, రోడ్డుకు ఇరువైపుల నాటి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. శివారు ప్రాంతాలలో కోతుల కొరకు పండ్ల మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజిబ్, అనిల్, గంగరాణి, జనార్ధన్, హరితహరం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీనివాస్‌రావు (సుప్రభాత్ హోటల్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని వారి స్వగృహం జగిత్యాలలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. వెంట నాయకులు రామ్మోహన్‌రావు,కత్రోజ్ గిరి,వొంటి పులిరాము, ప్రశాంత్‌రావు, రమేష్‌రావు,దివాకర్‌రావు,రాకేష్, ఉన్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో మౌంట్ శ్రీశైలే అపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో శ్రీ అవిఘ్న బిల్డర్ హైదరాబాద్ నిర్వహకులు మెట్‌పల్లిలో చేపట్టనున్న సంబంధిత కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఎండి షాకీర్, సంస్థ డైరెక్టర్ మారంపల్లి శ్రీనివాస్, ఏపూరి శ్రీనివాస్, మారంపల్లి సత్యనారాయణ, రాంప్రసాద్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సరస్వతి విగ్రహావిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారి విగ్రహానికి పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యాగం నిర్వహించి వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రతిష్టించగా భక్తులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈమేరకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజగంగు, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లలిత కళలకు వెన్నెల వాడ వేములవాడ !

**- సినారె సేవలు, స్ఫూర్తి అందరికీ ఆదర్శం**
**- సినారె వర్ధతి సందర్భంగా శాసన సభ్యులు చెన్నమనేని నివాళులు**

వేములవాడ, ప్రభాతార్త :



లలిత కళలకు వెన్నెల వాడ వేములవాడ అని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్వనరగామం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని సినారె నివాసంలో స్మృతి వనానికి ఎమ్మెల్యే సోమవారం నివాళులు అరినపంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో అవార్డులు, ఉన్నత శిఖరాలు అధిరోహించిన గొప్ప వ్యక్తి సినారె అన్నారు. తమ తండ్రి చెన్నమనేని రాజేశ్వర్‌రావు, సినారె మంచి సన్నిహితులు అని ఆ కారణంగా వారిని పలుసార్లు కలిసే మహాభాగనయం కలిగిందన్నారు. 1969లో ఘంటసాల సభలో పాల్గొన్నానని అప్పుడు వారు చెప్పిన కవిత్వం లలిత కళలకు వెన్నెల వాడ వేములవాడ అనే మాట నాకు బాగా గుర్తుందన్నారు. దానికి అనుగుణంగా సంస్కృత, వేద, సంగీత, నాట్య పాఠశాలలు రానున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు పెద్ద పీట వేస్తుందన్నారు. పట్టణంలో ఉన్న సినారె భవనం శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని తీసేసి రూ.10 కోట్లతో సినారె ఆడిటోరియంను సర్వాంగ సుందరంగా ఆధునిక హంగులతో విశాలంగా కొత్తగా నిర్మించబోతున్నామని తెలిపారు. సినారె తెలుగు ప్రాంతానికి ముద్దుబిడ్డ అని వారి ప్రభావం ఈ ప్రాంతం, మా అందరిపై ఉందన్నారు. వారి సేవలు స్ఫూర్తి ముందు తరాలకు అందజేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత కవి నలిమేల భాస్కర్, శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ కంఠశాల మల్లేశం, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె. చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవునూరి శంకరయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాస్‌రావు, ఇప్పపూల అజయ్, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచ్ జింకె విజయ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

**- కెకె మహేందర్ రెడ్డి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రామలక్ష్మణపల్లె, కొండాపూర్, గన్నేవానిపల్లె, సేవాలాల్ తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమం పండగ వాతావరణంలో సాగింది. కార్యక్రమాలకు అభిమానులు వెల్లువలా హాజరు కావడమే కాకుండా కొండాపూర్ గ్రామ ఉప సర్పంచ్ బషీర్‌తోపాటు పలు పార్టీల్లో ఉన్న వారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా గ్రామాల్లో ఆ గ్రామ శాఖ అధ్యక్షులతో కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం కేకే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్లు సమీపిస్తుండటంతో ఏదో రకంగా ప్రజల్లో ఉండాలి, వార్తల్లో రోజు నిలవాలి అనే ఆలోచనతో దశాబ్ది ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని రూపొందించి ప్రజల సొమ్మును వృథా ఖర్చు చేసి శతాబ్ద కాల అభివృద్ధిని వెనక్కి నెట్టి తెలంగాణను అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. సబ్బండ వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతావుంటే ప్రభుత్వం ఉత్సవాల పేరిట ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు. అందరికీ అవసరమైన ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలను నిర్వీర్య చేస్తూ ఇన్నాళ్లకు మళ్లీ మొసలి కన్నీరు కారుస్తూ కులాల వారీగా పథకాలను రూపొందించి అట్టహాసంగా ప్రారంభించి, మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం చేపట్టిన ఏ పథకం పూర్తి స్థాయిలో అట్టడుగు వారికి చేరిన దాఖలాలు లేవని, గొప్పలు చెప్పుకోవడానికి ప్రారంభించి, వాటిని అమలు చేయడంలో మాత్రం చిత్తశుద్ధి ఉండదని, హంగు ఆర్భాటాలతో ఉత్సవాలు నిర్వహించినంత మాత్రాన ప్రజలు వెర్రివారు కారని, అన్ని గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అనేక ఒడిదొడుకులు ఎదురైనా పక్క రాష్ట్రంలో ఇబ్బందులు వస్తాయని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అన్నింటిని భరించి తెలంగాణ రాష్ట్ర బిల్లును ఆమోదించి, రాష్ట్రాన్ని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కెకె మహేందర్ రెడ్డిని అభిమానులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలున్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం...

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారినిఇ దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రారంభమైన పాఠశాలలు

**- ఎండ వేడిమితో విద్యార్థుల ఇబ్బందులు**

చందుర్తి, ప్రభాతవార్త :



సోమవారం పాఠశాలలు ప్రారంభం కావడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభించగా వాతావరణం చల్లబడక ఎండలు ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు ఉక్కపోతతో అవస్థలు పడ్డారు. ఎండలు అధికగా ఉండడంతో ఒక్కపూట బడులు కొనసాగిస్తే బాగుండేదని మండల ప్రజలు తెలిపారు.




## పార్టీ బలోపేతనికి కృషి చేయాలి

**-బిజేపి వనపర్తి జిల్లా ఇంచార్జి గోసిపల్లి ప్రతాప్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపి ని మరింత బలోపేతానికి కృషి చేయాలని బిజేపి వనపర్తి జిల్లా ఇంచార్జి గోసిపల్లి ప్రతాప్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పూర్వ కార్యకర్తల సమ్మేళనం సినియార్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్లలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు ప్రతాప రామకృష్ణ, లగ్గిశెట్టి శ్రీనివాస్, ఆడెపు రవీందర్, మల్లి కార్జున్, గోపి శ్రీలం రాజు, కౌన్సిలర్ గూడురి భాస్కర్, కమలాకర్, బర్కం లక్ష్మి, నాగుల శ్రీనివాస్, మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వార్డులను పరిశీలించిన జడ్పి చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్ల అసుపత్రి వార్డులలో పరిశుభ్రత పాటించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. సోమవారం జిల్లా ఆసుపత్రిలోని అన్ని వార్డులను జడ్పి చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14న వైద్యఆరోగ్య దినోత్సవం పద్మనాయక పంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన మేరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను అదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని పురోగతిని తెలిపేలా కార్యక్రమం నిర్వహించాలని డాక్టర్లుకు సూచించారు. ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిలుగా మంత్రి కేటిఆర్ హజరవుతరని తెలపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌వో సుమాన్‌మోహన్ , సూపరిండెంట్ మురళిదర్, డాక్టర్లు ఉన్నారు.

## సిఎంఆర్ చెక్కులను పంపణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు లబ్ధిదారులకు సిఎంఆర్ చెక్కులను వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు అంద జేశారు. సోమవారం ప్రగతి నగర్ చెందిన అది రెడ్డికి 37500, చొక్కి తిరుపతికి 14వేలు కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సిఎంఆర్ లబ్ధిదారులకు మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరువతో త్వరగా మంజురు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సిఎంఆర్‌కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి శ్రీనివాస్, గజావాడ ప్రభకర్, పిల్లా మహెందర్, బొట్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి తృటిలో తప్పిన పను ప్రమాదం

**- అతివేగమే ప్రమాదానికి కారణమా? - బైక్‌ను ఢీకొన్న కారు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డి కారు జాతీయ ప్రధాన రహదారిపై అదుపుతప్పి గుంతల్లోకి దూసుకెల్లిన సంఘటనలో తృటిలో పెనుప్రమాదం సోమవారం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. మానకొండూర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్‌లో నిర్వహించే 2కె రన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కరీంనగర్ నుండి హుజురాబాద్‌కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తన ప్యార్చునర్ కార్‌లో మానకొండూర్ వైపు నుండి కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై వెళ్తుండగా శంషాబాద్ గ్రామ సమీపంలో కౌశిక్‌రెడ్డి ముందున్న ప్రజభుత్వ పైలెట్ వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ కౌశిక్‌రెడ్డి వాహనం డ్రైవర్ అతివేగంతో ముందుకు వెళ్తుండగా శంషాబాద్ గ్రామానికి చెందిన సంపత్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా కౌశిక్‌రెడ్డి వాహనం ఢీకొని కారు అదుపుతప్పి అతివేగంతో ప్రధాన రహదారి పక్కనేఉన్న గుంతల్లో పడడంతో కౌశిక్‌రెడ్డి ప్రయాణిస్తున్న కారులో ఏయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. కారులో కౌశిక్‌రెడ్డితో పాటు డ్రైవర్, ఇద్దరు గన్ మెన్‌లు ఉన్నారు. జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్వి చక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి, కౌశిక్‌రెడ్డి స్వల్ప



గాయాలు కావడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. కారు అతి వేగంతో వెళ్లడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన అభిమాన నాయకుడు కౌశిక్‌రెడ్డికి తృటిలో పెను ప్రమాదం తప్పడంతో పార్టీ కార్యకర్తలు అభిమానులు ఒకసారి ఊపిరి పీల్చుకున్నట్లు తెలిపారు.

# తెలంగాణ పోలీసుల సేవాలు భేష్

**- టుకే రన్ ఐకమత్యానికి బలం.. హుజురాబాద్ ప్రజలే నా బలగం**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం 10వసంతాల ఆవిర్భావ దినోత్సవాలు ప్రజలు కన్నుల పండుగగా జరుపుకుంటున్నారని, ఉత్సవాలలో భాగంగా టుకే రన్ మనందరి ఐకమత్యానికి బలమని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలే నా బలగం అని చెప్పుకోవడానికి ఇది శుభదినం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ప్రశాంత్ ఉత్సవాల వేడుకల్లో భాగంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పచ్చజెండా ఊపి టుకే రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయలు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టుకే రన్ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సమృద్ధిగా నిధులు కేటాయించి పోలీస్ వ్యవస్థను ఈ గడిచిన 10సంవత్సరాల కాలంలో మరింత బలోపేతం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు శాస్త్రీయంగా నిధులు కేటాయించి ఆ శాఖలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించిందన్నారు. తెలంగాణ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజలకు సేవలు చేస్తూ చాలా దగ్గరయ్యారని, దేశానికి మన రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఆదర్శమన్నారు. పోలీసులు విధులు నిర్వహిచడానికి గాను వారికి ప్రత్యేక వాహానాలను ఇవ్వడం జరిగిందని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం షీ టీంలను ఏర్పాటు చేయడం, సంఘటన జరిగిన సమయానికి వేగంగా వెళ్లడం కోసం బ్లూ కోర్టు పోలీస్ పద్ధతి ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలకు సేవలందించడానికి ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కౌశిక్ రెడ్డి అన్నారు. నేరాల అదుపులో ఇతర రాష్ట్రాల పోలీసుల కన్న మన రాష్ట్ర పోలీసులు క్రైంను చేదించడంలో శాస్త్రీయ, సాంకేతిక కోణాలను వాడుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్మన్లు దేశిని స్వప్నకోటి, కొలిపాక నిర్మల, హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, ఎస్సై రాజన్న, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, సింగిల్‌విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, వివోలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త** మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమిడియేషన్ మెషర్స్ కింద సోమవారం సింగరేణి హైస్కూల్‌లో ఆర్జీ 2 సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో అలీప్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత జూట్ బ్యాగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహార్ హాజరై ప్రారంభించారు. ఆర్జీ 2 ప్రభావిత గ్రామాలైన పెంచికల్ పేట్, న్యూమారేడుపాక, అల్లూరు, వెంకట్రావ్‌పల్లి, కెకె నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాలకు చెందిన మహిళలకు అలీప్‌కు చెందిన ప్రతినిధులు రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్స్ అందజేస్తారని తెలిపారు. అలాగే తయారు చేసిన ఉత్పత్తులను వ్యాపారం ఎలా చేయాలనే విషయాలపై క్షుణ్ణంగా వివరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి, అధికారుల సంఘం అధ్యక్షులు మధుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, సెక్టార్ 3 పాఠవాల హెచ్ఎం పురుషోత్తం రావు, రామగిరి ఎంపిడిఓ భాస్కర్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, అలీప్ సంస్థకు చెందిన ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు తదితరులున్నారు.



# సాక్సులకు, చెప్పులకు తేడా తెలియదా

**- ప్రకాష్ జవదేకర్ దైవ భక్తి ఉన్న నాయకుడు**
**- చెప్పులేసుకుని ఆలయంలోకి వెళ్ళేంత మూర్ఖుడు కాదు**
**- 73 ఏళ్ళ వ్యక్తిపై ఇంత దుర్మార్గపు ప్రచారమా ..?**
**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్ చెప్పులేసుకుని వేములవాడ రాజన్న ఆలయంలోకి వెళ్ళారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. 73 ఏళ్ళ ప్రకాష్ జవదేకర్ దైవ భక్తుడు. చెప్పులేసుకుని ఆలయంలోకి వెళ్ళెంత మూర్ఖుడు కాదు .. చెప్పులు విడిచి సాక్కులతో ఆలయంలోకి వెళ్ళారు. నేను వారితో ఉన్నా అని స్పష్టం చేశారు. సోమవారం కరీంగనర్‌లో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను పర్యవేక్షించడానికి టవర్ సర్కిల్ వద్దకు వచ్చిన బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా వివరణ ఇచ్చారు. సాక్కులకు చెప్పులకు తేడా తెలియని వాళ్ళు చేసే ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అయ్యగారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ప్రకాశ్ జవదేవకర్ వయస్సు 73 ఏండ్ల పెద్దాయన అని అన్నారు. నడుస్తుంటే జారి కింద పడబోతే పట్టుకున్నా దానిని కూడా కొంతమంది రాద్ధాంతం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మంథని నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**- బిజెపి రాష్టనాయకుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం ప్రజలు అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలను పక్కన పెట్టి మూడవ ప్రత్యామ్నాయంగా భారతీయ జనతాపార్టీని కోరుకుంటున్నారని ఈ సారి ఎన్నికల్లో మార్పు తథ్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులో ముఖ్య కార్యకర ్తలతో నిర్వహించిన సమావేశంలో జిలా ్ల అద్యక్షుడు రావుల రాజేందర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపైన ప్రజలు విరకి ్త చెందారని వీరికి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. దీనిలో భాగంగా బిజెపి కార్యకర్తలు భవిష్యత్తు కార్యక్రమంపైన ప్రత్యేక కార్యచరణ వివరించటం జరుగుతుందన్నారు. పార్టీని నము ్మకుని పనిచేసేవారికి సముచిత స్థానం పార్టీ కల్పిసు ్తందన్నారు. దీనికి నిదర్శనమే బండి సంజయ్ అని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో బూత్‌స్థాయి నుండి పార్టీని బలపేతం చేయాలన్నారు. మంథని నియోజకవర్గంలో కాం గ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను దోచుకున్నారని నాయకులు వ్యక్తిగతంలో అభివృద్ధి చెందారని ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి ప్రభుతా ్వలు వస్తాయనే ప్రచారం గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కనీ ్వనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, ముత్తారం మండల ఇంచార్జి పోతరవేన క్రాంతికుమార్, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, సబ్బని సంతోష్ పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే నెంబర్ వన్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - గోదావరిఖనిలో తెలంగాణ 2కె రన్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే నెంబర్ వన్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పోలీస్, క్రీడా శాఖ వారి నేతృత్వంలో గోదావరిఖనిలో తెలంగాణ 2కె రన్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చందర్ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ చౌరస్తా జంక్షన్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు ఈ రన్ జరిగింది. అధిక సంఖ్యలో ఉత్సాహంగా ఈ రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణలో ఉంటేనే కొత్త పరిశ్రమలు ఏర్పడుతాయని, అందుకే సిఎం కెసిఆర్ పోలీసు శాఖను రాష్ట్రంలో మరింత పటిష్టం చేసేందుకు అన్ని రకాల చర్యలను తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొన్న మొదటి పది మందికి బహుమతులతో పాటు, పాల్గొన్న వారికి ప్రోత్సహకాలు అందజేశారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, టూటౌన్ సిఐలు సూరం వేణుగోపాల్, సుందర్ రావు, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు బాలసాని స్వామి గౌడ్, జెవి రాజు, నారాయణదాసు మారుతి, కాల్వ శ్రీనివాస్, రాకం వేణు, బెందే నాగభూషణం, వడ్డెపల్లి శంకర్, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

# సింగరేణి ఎన్నికలపై నేడు తుది నిర్ణయం

**- కార్మిక సంఘాలతో ఎన్నికల అధికారి సమావేశం**
**- ప్రభుత్వం సహకరిస్తే ఎన్నికలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికల నిర్వహణపై నేడు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సింగరేణి సంస్థలో ఏడవసారి జరిగే ఈ ఎన్నికలు ఆలస్యం అవుతుంది. 2017 అక్టోబర్ నెలలో జరిగిన ఎన్నికల కాలపరిమితిపై మొదటి నుంచి వివాదం జరుగుతుంది. ఎన్నికల నిర్వహణ సమయంలో కరోనా లాంటి విపత్కర పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ఈ ఎన్నికలు మరింత ఆలస్యం జరిగింది. సింగరేణి సంస్థలో జాతీయ సంఘాలు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల కాలపరిమితి దాటిందని రాష్ట్ర హైకోర్టు ఆక్షేపించారు. దరిమిలా కార్మిక సంఘాల అధికారులు రాష్ట్ర లేబర్ కమీషనర్ నుంచి శ్రీనివాస్ అనే అధికారిని ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమించారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అధికారి ఉనికిలో ఉన్న కార్మిక సంఘాలను ఆహ్వానించి సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థలో కార్మిక శాఖ కార్యాలయంలో 13 కార్మిక సంఘాల కార్మికుల సభ్యత్వం కలిగి ఉన్న ఈ సంఘాలలో అయిదు జాతీయ కార్మిక సంఘాలు, టిబిజికెఎస్, రెండు ఐఎఫ్‌టియు, గని కార్మిక సంఘం ఇలాంటి సంఘాలను ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని లేబర్ డిపార్టెమెంట్ కార్యాలయంలో




మంగళవారం ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అయితే మరికొన్ని నెలలోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా ఈ ఎన్నికల నిర్వహణకు సాహసం చేయడానికి ప్రభుత్వం వెనక్కి తగ్గే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో నాయకులు అసెంబ్లీ ఎన్నికల ఫీవర్‌లో ఉన్నందువలన సింగరేణి ఎన్నికల నిర్వహణకు అధికారులు సైతం అభ్యంతరాలు తెలిపే అవకాశాలు ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.

# తెలంగాణ అభివృద్ధిని దశదిశల తెలిపేందుకే దశాబ్ది ఉత్సవాలు

**- తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా**
**- జగిత్యాల జిల్లాలో తెలంగాణ రన్**
**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగిన తెలంగాణ రన్**
**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్లకార్డులు**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమం తెలంగాణ ఖ్యాతిని,అభివృద్ధిని చాటి చెప్పేలా జిల్లాలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్ కార్యక్రమం జగిత్యాల, కోరుట్ల, ధర్మపురిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మపురిలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాలలో ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్,కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు హాజరైన రంగుల బెలూన్‌లు వదిలి జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభించారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, పోలీస్ సిబ్బంది,కళాశాల విద్యార్థులు, తెలుపు రంగు టీ షర్టులను ధరించి,పెద్ద ఎత్తులో తెలంగాణ రన్‌లో భాగస్వామ్యం కావడం తెలంగాణ దశాబ్ద కాలం ప్రగతికి అద్దం పట్టింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పదేండ్లలో సాధించిన ప్రగతిని దేశ నలుమూలలా తెలియజేసేలా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అనుమాలను పటాపంచలు చేస్తూ అద్భుత ఫలితాలను తెలంగాణ పోలీసులు సాధించారని అన్నారు.పోలీస్ శాఖ పరిధిలో గతంలో ఉన్న పరిస్థితులకి,నేడు ఉన్న పరిస్థితులకి పొంతన లేదని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అద్భుత విజయం సాధించారని ఆయన ప్రశంసించారు.మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వ షీటీమ్స్ ఏర్పాటుచేసి నిరంతర పర్యవేక్షణతో మహిళలపై వేధింపులను పూర్తిగా అరికట్టడం జరిగిందని తెలిపారు.డయల్ 100కి ఫోన్ చేసిన వారికి నిమిషాల వ్యవదిలో సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కల్టెర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 2 నుండి 21వ తేది వరకు రోజుకో కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అన్నారు.అందులో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్‌ను నిర్వహించుకున్నామని, వ్యాయామం, క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు.అందరికీ ఫిట్‌నెస్ చాలా ముఖ్యమని,తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖకు,భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిచే విధంగా అందరు కృషి చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అన్నారు.దశాబ్ది వేడుకల స్ఫూర్తితో మరో దశాబ్ద కాలానికి ప్రణాళిక వేసుకోవచ్చని తెలిపారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చి తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్లకార్డులు...:** తెలంగాణ రన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మహిళల రక్షణకు,మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ,వినూత్నంగా రూపొందించిన ప్లకార్డులు తెలంగాణ రన్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,అందరినీ ఆకట్టుకున్నాయి.





# ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులపై కఠిన చర్యలు

**- మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ - డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్**



**తిమ్మాపూర్:** పాఠశాలలు పున: ప్రారంభమైన నేపథ్యంలో విధ్యార్థులను రవాణా చేసే విధ్యాసంస్థల బస్సులు తప్పని సరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 1629 విధ్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు కేవలం 817 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 812 బస్సులు కూడా సంబందిత రవాణా శాఖ కార్యాలయంలో బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.15 సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితులలో రోడ్లపై తిరగరాదని,15 సంవత్సరాలు దాటిన బస్సులు,ఫిట్ నెస్ లేని బస్సుల లో విద్యార్థులను రవాణా చేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిటీసీ హెచ్చరించారు.బస్సు మంచి కండిషన్‌లో ఉంచడంతోపాటు అనుభజ్ఞులైన డ్రైవర్లను నియమంచుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు కరీంనగర్ జిల్లా లో 818 బస్సులకు 468 బస్సులు,పెద్దపల్లి జిల్లాలో 249 బస్సులకు 75 బస్సులు, జగిత్యాల జిల్లా లో 427 బస్సలకు 213 బస్సులు,రాజన్న సిరిసిల్లా లో 135 బస్సులకు 61 బస్సులు ఫిట్‌నెస్‌కలిగి ఉన్నాయని మిగిలిన బస్సులు కూడా త్వరలో ఫిట్ నెస్ చేసుకోవాలని తెలిపారు.అప్పటి వరకు ఎట్టిపరిస్థితులలో ఆ బస్సులను రోడ్లపై తిప్పరాదని తెలిపారు.త్వరలో విద్యాసంస్థల యాజమాన్యాలతో, డ్రైవర్లతో సమావేశం నిర్వహిస్తామని డిటీసీ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# అభివృద్ధి పనులపై ప్రజలకు అనుమానాలున్నాయి

**- కొంతమంది అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు**
**- బీజేపీ కార్పొరేటర్లపై వివక్ష చూపిస్తున్నారు**
**- టవర్ సర్కిల్ వద్ద స్మార్ట్ సిటి పనులను పర్యవేక్షించిన ఎంపీ బండి సంజయ్**
**- అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాజకీయ విమర్శలు – ప్రతి విమర్శలకు తావులేకుండా కరీంనగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మేం సహకరిస్తుంటే .. మీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా ? అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్‌లు నిస్వార్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకుని వ్యవహరించాలని బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల విషయంలో ప్రజల్లో అనేక అనుమానాలున్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా సోమవారం బండి సంజయ్‌కుమార్ కరీంనరగ్‌లోని టవర్ సర్కిల్ వద్ద వికాస్ తీర్థ స్కీం కింద జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు ఫిర్యాదులు ఆయనకు అందిచినట్లు తెలిపారు. లైట్లు వెలగడం లేదని, వర్షం వస్తే నీళ్ళు నిల్వ ఉండిపోతున్నాయని, డ్రైనేజీ పొంగుతోందని వాపోయారు. పనులను సరిగ్గా జరగడం లేదని, నాణ్యత లేదని పేర్కొన్నారు. దంతో అక్కడే ఉన్న అధికారులను పిలిచి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. స్మార్ట్ జాప్యం, నాణ్యత లోపించడం వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలకు తావులేకుండా కరీంనగర్‌ను అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్‌లు నిస్వార్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకుని వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రజల్లో అనేక అనుమానాలున్నాయని, వాటిని నివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిజేపీ కార్పొరేటర్ల విషయంలో వివక్ష చూపుతోందని, నిధులివ్వడం లేదు. చాలా మంది అధికారులు కష్టపడి చేస్తున్నారని, కానీ కొందరు అధికారులు తీరు సరిగ్గా లేదని, బిజేపీ కార్పొరేటర్‌లు ప్రజా పనుల కోసం వెళ్ళే పట్టించుకోరని, ఏం తప్పు చేశారో వాళ్ళు ప్రజలు గెలిపిస్తేనే కదా కార్పొరేటర్‌లు అయ్యిందని, ఎవరికి వాళ్ళు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే నేను ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్ సహా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినని అన్నారు. మరోసారి ఇలా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అంటూ మండిపడ్డారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావులను కలవడం, కేంద్ర అభివృద్ధి పనులను పరిశీలించడం, వివిధ మోర్చాలతో సమావేశం నిర్వహించడం, మోదీ 9 ఏళ్ళ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మహాసజ్ సంపర్క్ అభియాన్ ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. పనులను పర్యవేక్షించడానికి ఇక్కడికి వచ్చి పనులను పరిశీలించినట్లు చెప్పారు. పార్టీలతో సంబంధంలేకుండా అన్ని రాష్ట్రాల అభివృద్ధి కేంద్రం నిధులిస్తోందన్నారు. అందులో భాగంగానే కరీంనగర్, వరంగల్ నగరాలను స్మార్ట్ సిటీ పథకం కింద నిధులిస్తోందన్నారు. పనులునాణ్యతతో చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అనేక అనుమానాలున్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలి

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రాహుల్ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో 3వ విడత హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్ర సోమవారం రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్‌లో కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గడపగడపకు తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి ప్రజలు బతికే పరిస్థితులు లేకుండా చేస్తున్నాయని అన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయని అన్నారు. ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పూర్తిగా పాలనలో విఫలం అయ్యారని, వైఎస్సార్ గతంలో ఇచ్చిన పట్టాలు చెల్లవని, అవగాహన రాహిత్యంతో కొనసాగుతున్నారని అన్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా... లేకున్నా ప్రజలందరికీ సేవ చేస్తున్న తనను ఈ సారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, మహంకాళి స్వామి, గాదం విజయానంద్, సనా ఫక్రుద్దీన్, గుండేటి రాజేష్, కిషన్ నాయక్, మార్క రాజు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, దేవసపల్లి చక్రపాణి, గడ్డం తిరుపతి, అవినాష్, వాజీద్ తదితరులున్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినోద్ కుమార్ కు వినతి పత్రం



మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మల్యాల కు సంబంధించిన భారాసా నాయకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మల్యాల ఎంపిటిసి ఆగంతపు రవళి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జనగాం శేఖర్, నాయకులు ఆగంతపు వంశీధర్ లు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిని కలిసి బోకేలు అందించి మండల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# రైతులకు బహుమతులు అందజేసిన ప్రభాత్ సీడ్స్ కంపెనీ

జమ్మికుంట, ప్రభాత వార్త:
ప్రభాత్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట పట్టణంలో విజయ ఫర్టిలైజర్ డిపో దగ్గర రైతులకు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం ప్రభాత్ సీడ్స్ కంపెనీ వారు రైతులు ఏవైనా ప్రభాత్ సీడ్స్ మూడు ప్యాకెట్లు కొనుగోలు చేసి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వారికి ఫస్ట్ ప్రైజ్ ఎద్దుల జోడి, సెకండ్ ప్రైజ్ 20 స్ప్రే పంప్స్, థర్డ్ ప్రైజ్ 20 హెల్మెట్స్ గత సంవత్సరంలో ప్రకటించారు. లక్కీ డ్రాలో గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన రైతులు భీమా శ్రీనివాస్, కొమిరే గ్రామం ఓదెల మండలం పెద్దపల్లి జిల్లా ఎద్దుల జోడి విజయ్ ఫెర్టిలైజర్ డిపో ముందు అందజేశారు. అదే విధంగా జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాల రైతులు సెకండ్ ప్రైజెస్ పంపులు తాడిపై ఎలిమెంట్స్ గెలుచుకున్న వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ ఫెర్టిలైజర్ డిపో యజమాని విజయ్, ముఖ్య అతిథిగా ప్రభాత్ సీడ్స్ కంపెనీ డిజిఎం శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఎం రమేష్, ఎస్ఓ మహిపాల్, అనిల్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సరస్వతి యజ్ఞం



జమ్మికుంట, ప్రభాత వార్త:
ఈనెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వేద పండితులు ఏళ్ళబాగా ప్రసాద్ ఆధ్వర్యంలో గాయత్రి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దాసరి రవీందర్ విజయ దంపతులు, పాఠశాల సమితి అధ్యక్షులు ఆవారా రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, అధ్యక్షులు శీలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య, సభ్యులు బుర్ర శివయ్య, కేతిపల్లి మాధవ రెడ్డి, సందిరి సారంగపాణి, దొంతుల రాజ్ కుమార్, సందిరి సారంగపాణి, గర్రెపల్లి నిరూపారాణి, పేరెంట్స్ (పోషకులు)ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని ప్రధాన రహదారి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి గోదావరిఖని పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు నాణ్యత లేకుండా బిటి రోడ్డు నిర్మాణం జరిగిందని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి ఆరోపించారు. నాణ్యత లేని రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అన్ని బిల్లులను పెండింగ్‌లో పెట్టి, ఇతర విభాగాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో నాణ్యత ప్రమాణాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని నగర కమీషనర్ బి.సుమన్ రావు ఆయన సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. నాణ్యత లేకుండా చేపట్టిన రోడ్డు నిర్మాణాల విషయంలో కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయించాలని ఈ సందర్భంగా మహంకాళి స్వామి డిమాండ్ చేశారు.

## పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి

రామగిరి(కమాన్‌పూర్)-ప్రభాతవార్త
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ తల్లి స్వర్గస్తులైన సందర్భంగా వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించిన శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.తమ వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.

## రైతు బంధు పథకానికి దరఖాస్తు చేసుకోండి

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలో డిసెంబర్ 16, 2022 నాటికి పట్టాపాసు బుక్‌లు పొందిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద రైతు బంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని అడవి శ్రీరాంపూర్‌లో 19 మంది, అదేవిధంగా ఇప్పల్లపల్లిలో 20, ఖమ్మంపల్లిలో 6, దరియాపూర్‌లో 7, కేశనపల్లిలో 7, లక్కారంలో 5, మచ్చుపేటలో 9, మైదంబండలో 14, సర్వారంలో 3, శుక్రవారంపేటలో 3, ఓడేడులో 20, ముత్తారంలో 14, పారుపల్లిలో 14, శాత్రాజులపల్లిలో 4గురు రైతులు రైతు బంధు జాబితాలో ఉన్నారని ఆయన తెలిపారు. సంబంధిత రైతులు రైతు బంధు దరఖాస్తు ఫారంతో ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో క్లస్టర్ ఎఈవోలు మైదంబండ హారికను 7569937918, ఖమ్మంపల్లి మౌనికను 7569934657, ముత్తారం శ్రీలేఖను 7569975323లలో సంప్రదించాలని తెలిపారు.

## ఫిఫ్టీంత్ ఫైనాన్స్ నిధుల నుండి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన ఎంపిటీసీలు

రామగిరి-ప్రభాతవార్త
రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామంలో ఎంపిటీసీలు చిందం మహేష్,కొప్పుల గణపతి ల ప్రత్యేక చొరవతో ఫిఫ్టీంత్ ఫైనాన్స్ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు మంజూరవగా వచ్చిన నిధుల నుండి ప్రజల సౌకర్యార్థం కస్తూర్బా పాఠశాల,హనుమాన్ టెంపుల్,జెండా చౌరస్తా,కన్యక పరమేశ్వరి దేవాలయ ఆవరణలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు. మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్,కాటం సత్యం,ఉడుత శంకర్,గాజుల శ్రీనివాస్,సిద్దం మురళి క్రిష్ణ,ఎరవేన అజయ్,తాటి సతీష్,చేతి సుదాకర్,భూమయ్య,చిరంజీవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



సుల్తానాబాద్, ప్రభాతవార్త.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని డిఈవో మాధవి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల పిఎస్, యుపిఎస్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. బడి బాట తదనంతరం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని మరింతగా చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ సౌకర్యాలైన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారంలు, ఉచిత భోజనం, మన ఊరు మన బడి కార్యక్రమంలో కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను పిల్లల తల్లిదండ్రులకు క్లుప్తంగా వివరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడిచి భవిష్యత్తును బాగు చేసుకోవాలి

**- 2కె రన్‌లో జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



యువత సన్మార్గంలో నడిచి తమ భవిష్యత్తును బాగుచేసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఆయన బొక్కలవాగు వద్ద జెండావూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. గతంలోని కాంగ్రెస్ పాలకులు ఉన్న సమయంలో రాష్ట్రంతో పాటు మంథని ప్రాంతం ఏమాత్రం అభివృద్ధి సాధించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఏర్పడకముందు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. మంథనిలో జెఎన్‌టియు కళాశాలను ఏర్పాటు చేసినను వారికి కనీస సౌకర్యములు కల్పింటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జెఎన్‌టియు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. 2కె రన్ ద్వార యువతకు ఎంతో ప్రయోజనం ఉంటుందని యువత చెడు సంస్కృతిని వీడి ఆరోగ్య రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్,, సిఐ సతీష్, ఎంపిడివో రమేష్, ఎంపిపిలు కొండ శంకర్, ఆరెల్లి దేవక్క కొమురయ్య, సింగిల్‌విండో చైర్మన కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీచైర్మన్ ఎక్కటి అనంతరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బడులు మొదలైన వేళ బస్సులు పదిలమేనా

**- స్కూల్ బస్సు నియమ, నిబంధనలు కాగితాలకే పరిమితమా ?**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

వేసవి కాలం సెలవులు ముగిసి బడులు మొదలైన వేళ విద్యార్థులను తరలించే ప్రైవేట్ స్కూల్ బస్సులు పదిలమేనా..? బడి గంట మోగక ముందే ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆర్టీఓ ఆఫీస్‌కు తీసుకెళ్లి ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుంది. మరి ముస్తాబాద్‌లో ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సులకు అన్నింటికి ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందారా లేదా అనేది అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక బస్సుకు పర్మిషన్ తీసుకొని అంతకంటే ఎక్కువ బస్సులను తిప్పుతున్నారనే ఆరోపణలు గతంలో విద్యార్థి సంఘాల నుంచి వెలువడ్డాయి. అలాగే స్కూల్ బస్సు నియమ, నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయనే ఆరోపణలు వెలువడ్డాయి. ముఖ్యమైన నిబంధనలను కొన్నింటిని ఒకసారి గమనిస్తే ప్రతీ స్కూల్ బస్సుకు ఇరువైపులా పుటాకార దర్పణాలు కలిగి ఉండాలి. బస్సుకు, స్కూల్ బస్సు పేరుతోపాటు స్టాప్ అనే అక్షరాలు కలిగి ఉండి, పిల్లలున్నారు జాగ్రత్త అని రాసి ఉండాలి. ఆర్టీఓ ఆఫీస్‌లో ఫిట్నెస్ పొందిన తేదీతో సహా ముగిసే తేదీ కూడా బస్సు వెనకాల రాసి ఉండాలి. బస్సు లోపల ఫస్టయిడ్ బాక్స్‌తోపాటు ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ ఉండాలి. బస్సు టర్న్ లైట్స్, బ్రేక్ లైట్స్ ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలి. బస్సు ముందు, వెనుకాల



రేడియంతో వేసిన గుర్తులు కలిగి ఉండాలి. ముఖ్యంగా డ్రైవర్ బ్యాడ్జ లైసెన్స్ హోల్డర్ అయ్యి ఉండాలి. అతనితోపాటు బస్సులో ఓ సహాయకుడు ఉండాలి. బస్సులో పరిమితికి లోబడి మాత్రమే విద్యార్థులను తరలించాలి. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులారా మీరు మీ పిల్లల్ని ఎక్కిస్తున్న బడి బస్సు ఫైలమో... కాదో... జర నజరేయండి. అలాగే రవాణా శాఖ అధికారులు కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు, పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# ఒప్పందాలను అమలు పరుచకపోవడం దారుణం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ యాజమాన్యంతో కార్మి కులకు సంబంధించి గతంలో కార్మిక సంఘాల నాయకులు చేసుకున్న అగ్రిమెంట్లను నెలలు గడుస్తున్న అమలు పూర్తి స్థాయిలో అమలు పరచకపోవడం దారు ణమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం రెండవ నెంబర్ గేట్ వద్ద కాంట్రాక్టు కార్మిక సంఘాల యునై టెడ్ ఫోరం ఆధ్వర్యంలో సో మవారం జరిగిన మహాధర్నాలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఎన్టీపీసీ యాజమాన్యం కార్మికుల హక్కు లను తుంగలో తొక్కి, నియం తృత్వ నిర్ణయాలు తీసుకుంటూ, కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను భయ భ్రాంతులకు గురి చేయడం దారుణ మని, ఇలాంటి విధానాలు సరైనవి కాదని ఎన్టీపీసీ యాజ మాన్యాన్ని హెచ్చరించారు. ఇకనైనా ఎన్టీపీసీ యాజమాన్యం స్పందించి గతంలో జరిగిన అగ్రిమెంట్లను వెంటనే అమలు పరచాలని, లేని పక్షంలో కార్మికుల మద్ధతుతో సమ్మె బాట తప్పని హెచ్చరించారు. కార్య క్రమంలో కార్మిక సంఘాల జెఎసి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎన్టీపీసీ కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్ పాషా, ఎం. మహేష్, వి.సురేష్, ఈదునూరి రవి, నర్సయ్య, బి.రాజేష్, శ్రీకాంత్, మోసిన్, అబ్దుల్లా, కంకా రాజు, టి.ప్రకాష్ తది తరులున్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు వికలాంగుడి ఆందోళన

చందుర్తి, ప్రభాతవార్త :

భూమికోసం రుద్రంగి తహసీల్దార్ కార్యాలయం ముందు బోయిని నర్సయ్య అనే వికలాంగుడు న్యాయ పోరాటానికి దిగాడు. తనకు జీవనాధారమైన ఎకరం భూమి కబ్జాకు గురైందని తహసీల్దార్ కార్యాలయం ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఆందోళనకు దిగాడు. ఈ సందర్భంగా బోయిని నర్సయ్య మాట్లాడుతూ సర్వే నెంబర్ 176/119 ప్రభుత్వ భూమిలో గల ఎకరం భూమి కబ్జాకు గురైందని అట్టి భూమిని తనకు ఇప్పించేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని తెలిపాడు. రెండు సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా తనకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరాడు. తహసీల్దార్ భాస్కర్ వికలాంగుడి వద్దకు నిబంధన ప్రకారం దరఖాస్తు ఇవ్వాలని ఇష్టం వచ్చినట్లు ఫ్లెక్సీ కట్టి నిరసన తెలపరాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీని కార్యాలయం సిబ్బందితో తీయించాడు. అనంతరం పోలీసులు వికలాంగుడికి నచ్చజెప్పి ఆందోళన విరమింపచేయించారు.






# యువత శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



యువత శారీర దృఢత్వంపై దృష్టి సారించాలని, ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి ఐటిఐ నుంచి జెండా చౌరస్తా, కమాన్ దగ్గర నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, ఎసిపితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని, పదవ సంవత్సరంలో ప్రవేశించిన నేపథ్యంలో దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఫలాలు అందుకునే దిశగా యువత దృఢంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని, శారీరక దృఢత్వం సాధింగలిగితే మానసికంగా ప్రశాంతత లభిస్తుందని, హెల్తీ బాడీ, హెల్తీ మైండ్ ఉంటుందని, దీని వల్లన నిర్దేశించుకున్న లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ 2కె రన్ కార్యక్రమం ద్వారా యువతకు ఫిట్నెస్‌పై దృష్టి సారించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దృఢత్వంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, దీని వల్ల మన జీవితంలో ఏర్పాటు చేసుకున్న లక్ష్య సాధనకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ 2కె నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల మైదానం నుంచి, అయ్యప్ప గుడి, అమర్ నగర్ చౌరస్తా, మసద్, జెండా చౌరస్తా, పోలీస్ స్టేషన్, కమాన్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళ్ళాశాల మైదానం వరకు రన్ జరిగిందని, ప్రతీ ఒక్క యువకుడు ఉత్సాహంగా పాల్గొన్నాడని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, సిఐ ప్రదీప్, ఎస్ఐ మహేందర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆవరణలో టిబిజికెఎస్ నాయకులు ఎండి.ఉస్మాన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వ హించారు. ఈ వేడుకల్లో టిబిజికెఎస్ నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, దశరథం, రామ్మూర్తి, ఆకుల రాజయ్య, కొంగ రవీందర్, ఇంద్రసేన, రాజుతోపాటు ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

**-2కె రన్ విజయవంతం**



**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ధి ఉత్సవాలు భాగంగా సోమవారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిఒచారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు పాల్గొని జెండా ఊపి 2కె రన్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన పల్లె మీది బస్టాండ్ నుండి చెరువుకట్ట సమీపం వరకు 2కె రన్ నిర్వహించారు. 2కె రన్‌లో మండలంలోని వివిధ శాఖ అధికారులు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మానకొండూర్ నియోజకవర్గం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చదనంతో కలకలాడుతున్నాయన్నారు. పేదప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్ గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, శ్యాంసోన్, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఎంఈఓ మధుసూదనచారి, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**–పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

మానకొండూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయం పున: నిర్మాణం భాగంగా దేవాలయంలో హోమం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర సాంస్కృతిక సారది . చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, కిరణ్, రఘు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఆరేపల్లి మోహన్




**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పెద్దమ్మతల్లి దేవాలయం పున: నిర్మాణంలో భాగాంగ హోమం ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు పిట్టల మధు, దండబోయిన శేఖర్, నెల్లి మురళి, ఇజగిరి రమేష్, అల్లాడి రఘునాథరావు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొసనం బలరాం(83)అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బలరాం గత కొన్ని సంవత్సరాలుగా ఒక్కడే జీవిస్తున్నాడు. ఒంటరి జీవితం భరించలేక, అనారోగ్యానికి గురుకావడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఆవరణలోని సిమెంట్ పోల్‌కు ఉరి వేసుకుని ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కొడుకు జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిఖనిలోని ఎఫ్సీఐ గోదాంలో పనిచేస్తున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

## ప్రముఖ కవి చత్రపతి దంపతులకు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సినిపాటల రచయిత, తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్ళపల్లి చత్రపతి శ్రీనివాస్ దంపతులకు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి గంగుల కమలాకర్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చేతులమీదుగా సన్మానాన్ని చేశారు. ఆయన గత కొద్ది కాలంగా పలు కవితలు రాసి సమాజ చైతన్యానికి కృషి చేస్తున్నందుకు ఆయన ప్రతిబను గుర్తించి రాష్ట్ర ప్రతిభ ఉత్సవాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, కరీంనగర్ మేయర్ సునిల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అనిల్ కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## ఊట్కూరి మహిపాల్ రెడ్డిని సన్మానించిన గంగరాజు



**చొప్పదండి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అద్యక్షునిగా ఎన్నికైన ఎస్వీజేసి కళాశాల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డిని కరీంనగర్ జిల్లా కౌన్సిల్ ఫోరం జిల్లా కన్వీనర్ వడ్లూరి గంగరాజు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల యాజమన్యం నాయకత్వ లక్షణాలు కలిగిన మహిపాల్‌రెడ్డిని అద్యక్షునిగా ఎన్నుకోవడం హర్షనియమని అన్నారు. ఆయన హయంలో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీజేసి విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మేడ వెంకట వరప్రసాద్, బాలికల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, డైరెక్టర్లు సింహచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు దండె క్రిష్ణ, కొండల్ రెడ్డి, మాజీ ఎంపిపి తౌటు మురళి, మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, దళిత సంఘాల నాయకులు కోదాటి రాజయ్య, వడ్లూరి జానీ, సామాజిక నాయకులు స్వచ్చంద సంస్థలు తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం అయింది

**- 2కె రన్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యమైందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా పోలీస్‌శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం హర్షదాయకమన్నారు. చొప్పదండి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్‌లను అందించామని పట్టణాభివృద్ధికి 100 కోట్లు అందించామని అన్నారు. యువతకు ఉద్యోగ అవకశాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు యువకులు, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వొడ్నాల యుగ్నేష్

**గంగాధర ప్రభాతవార్త:**



గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు వొడ్నాల యుగ్నేష్ త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గంగాధర మండలం మధురనగర్‌లో టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యంతో సోమవారం బేటి అయ్యారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి హైద్రాబాద్ గాందీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. కాగా సామాజిక కార్యక్రమాల్లో ఉత్సహంగా పాల్గోంటూ మండలంలో యూత్ ఐకాన్ నిలుస్తున్నాడని అన్నారు. ఈయన చేరిక సమాచారంతో మండలంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

## నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

**- సిద్దార విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ సిద్దార్థ విద్యా సంస్థల లక్ష్యమని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి విద్యార్థుల విద్యాకోసం సుదుర ప్రాంతాలకు వెళ్లి వారిని చదివించడం ఇబ్బందికరంగా ఉంటుందని కార్పోరేటుకుదీటుగా విద్యను గ్రామీణ ప్రాంతాలలో అందించడమే లక్ష్యంగా చొప్పదండిలో తమ విద్యా సంస్థను ఈ విద్య సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని తెలిపారు. కరీంనగర్‌లో గత మూప్పై సంవత్సరాలుగా తమ విద్యా సంస్థలు ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చి దిద్దాయని వారి విద్య సేవలను కొనియాడారు. నేటి అదునిక సాంకేతిక కాలంలో విద్యార్థులకు చదువుతోపాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలిబాల్, క్రికెట్, ఇతర క్రీడా అంశాలపై యోగా, విద్యార్థుల మానసిక సామర్థ్యాలను పెంపు చేసే దిశగా పలు ప్రత్యేక కార్యక్రమాలను చెపట్టి విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని తెలిపారు. మేము అందిస్తున్న ఈ సేవలను చొప్పదండి మండలంతో పాటు ఇతర గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

# అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్రంలో మోడీ సర్కారు, రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్లు అన్ని వర్గాలకు అన్యాయం చేశాయని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని గుర్రాంపల్లి గ్రామంలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్-పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అవలంబిస్తున్న దుర్మార్గపు వైఖరికి ప్రజలు విసుగు చెంది ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనుకుంటే నిరాశే మిగిలిందని చెప్పారు. విద్యుత్ ఛార్జిలను అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, రైతులు పండించిన ధాన్యం తరుగు పేరిట కోతలు విధించి రైతులకు అన్యాయం చేస్తున్నారని, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో, రాష్ట్రంలో నూటొక్క సమస్యలున్నాయని అన్నారు. ఇవన్ని పరిష్కారమవ్వాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన అటుకుల రవీందర్ రెడ్డి, పిడుగు నిరాజన్, మాదిరెడ్డి తిరుపతి రెడ్డి, గొట్ల గణేష్, పాడి అనిల్ రెడ్డి, కొలిపాక ప్రశాంత్, బుర్ర విజయ్, పైడిపల్లి సందీప్, తోగారి అరవింద్, రెడ్డి రమేష్, గాదం రాకేష్‌తోపాటు 50 మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు యాట మల్లారెడ్డి, కదర్ల శ్రీనివాస్, పిన్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, మ్యాడగోని శ్రీనివాస్, మూల జనార్ధన్ రెడ్డి, పిడుగు రాజారామ్, అవినాష్, గన్నమనేని తిరుపతి రావు, బండ శ్రీనివాస్, కొమ ఉ్మ అభిలాష్ తదితరులున్నారు.

# బిసి కుల వృత్తిదారులకు లక్ష రూపాయల పథకం తెచ్చిన తంట

**- తహాశీల్దార్ కార్యాలయం, మీసేవ కేంద్రాల వద్ద ప్రజల పడిగాపులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయల ప్రభుత్వ సహాయం ప్రకటించడం, అందుకోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అవసరం పడటంతో ప్రజలు తహాశీల్దార్ కార్యాలయం, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఉదయం 10గంటలకు వస్తే సాయంత్రం 5గంటల వరకు పడిగాపులు కాస్తున్నారు. పథకం ప్రకటించినప్పటి నుంచి రోజుకు సుమారు మూడు వందల అప్లికేషన్లు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు తెలిపారు దరఖాస్తు పెట్టుకున్నాక ఏడు పని దినాలలో దరఖాస్తు దారుడికి సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉండగా ఆయనను మా సిబ్బంది ఎప్పటికప్పుడు వీలైనన్ని సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసి అప్రూవల్ ఇస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవగాహన లేక దరఖాస్తు చేసుకున్న రోజే సర్టిఫికేట్ కావాలని ఆఫీస్ వద్దే ఉంటున్నారని, అలా ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. శని, ఆదివారాలు కార్యాలయానికి సెలవు దినాలు కావడంతో సోమవారం దరఖాస్తుదారుల రద్దీ పెరిగిందని అన్నారు. ఇక మీ సేవ కేంద్రాల విషయానికి వస్తే జనాల అవసరాన్ని ఆసరా చేసుకొని కొన్ని మీ సేవ కేంద్రాల నిర్వహకులు సర్వర్ డౌన్ ఉందని, తర్వాత రమ్మని చెప్తూ ప్రజలను పడిగాపులు కాపిస్తూ పని త్వరగా కావాలంటే డబ్బులు ఎక్కువ అవుతాయని సర్టిఫికేట్ అప్లికేషన్ కోసం అధిక డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ బిసి కుల వృత్తిదారులు లక్ష రూపాయల కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు సమీపిస్తుండటంతోనే ప్రజలు ఈ విధంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే గడువు పెంపు చేయాలని బిసి సంఘాల నాయకులు కోరుతున్నారు.



# జీవో నెంబర్ 8ని అమలు పరచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో రెండు వేల రూపాయలను పెంచుతూ ప్రకటన చేసి జీవో నెంబర్ 8ని అమలు పరచకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నాయకులు అన్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయినప్పటికీ అమలు పరచకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని, జూన్ 25 వరకు 2వేల రూపాయలు అమలు పరుస్తూ భోజంన కార్మికులను ఫుల్ టైం వర్కర్స్‌గా గుర్తించరి వారికి కనీసం ఇంకొక 3వేలు కలుపుతూ 6వేల రూపాయలు వేతనంగా ఇవా ్వలని, లేని పక్షంలో జులై 1వ తేదీ నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు నిలిపివేసి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో నిరసనలు తెలుపుతారని హెచ్చరించారు.




# ఇండియా మిషన్ స్కూల్ కరస్పాండెంట్‌గా అంకరి కుమార్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల ఇండియా మిషన్ హైస్కూల్ కరస్పాండెంట్‌గా అంకరి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా అధ్యక్షుడు ఐజక్, ప్రధాన కార్యదర్శి జోనా గోపిలు అంకరి కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో మొట్టమొదటి స్కూల్ అయిన ఇండియా మిషన్ స్కూల్‌ను అందరి సహకారంతో పూర్వ వైభవం తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో హాస్టల్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇండియా మిషన్ డైరెక్టర్ మనోహర్, ఎఫ్ఈసి డైరెక్టర్ సుదర్శన్, పెద్దపల్లి ఫీల్డ్ సెక్రటరీ వాసాల డేవిడ్, కోశాధికారి కల్వల డిక్ పాల్గొన్నారు.

# ఇంటిపై రేకులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పూసాలకు చెందిన ఉస్తెం రమేష్ రాధ, ఉస్తెం రాజమ్మ నాలుగు రోజుల క్రితం ఊరికి వెళ్లగా, గుర్తు తెలియని దుండగులు ఇంటి రేకులపై పెద్ద బండలు వేసి ధ్వంసం చేశారు. రేకులకు పెద్ద రంధ్రాలు పడి పూర్తిగా పాడైపోయాయి. ఇంటిలోని కూలర్ పగలగొట్టారు. బాధితులకు ఆర్థిక నష్టం కలిగిందని కాంగ్రెస్ నాయకుడు ఇసద్ధ తిరుపతి తెలిపారు. పూసాల ఐకెపి సెంటర్‌లో కొంత మంది యువకులు గంజాయి తాగుతూ మత్తుకు బానిసలై పోతున్నారని, వారే చేసి ఉంటారని పలువురు ఆరోపించారు.

# నేడు నియోజక వర్గ స్థాయిలో మహిళా సంక్షేమ దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నేడు మహిళా సంక్షేమ దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు జిలా ్ల కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం నియోజక వర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు, పెద్దపల్లిలోని రంగంపల్లిలో గల ఆర్ఆర్.గార్డెన్స్‌లో, గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆర్‌కె గార్డెన్స్‌లో, మంథని నియోజక వర్గంలో ఎస్ఎల్‌బి పంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నట్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# జూన్ 19 వరకు ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

**- ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహాచారి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే గడువు తేదీ జూన్ 19 వరకు పొడగించినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ నర్సింహచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షన సంస్థలలో ఆగస్టు 2023-24 విద్యా సంవత్సరం మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు తేదీ జూన్ 19 వరకు పొడగించామని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు వీలయినన్ని ఎక్కువ ఐటిఐలలో, ఎక్కువ ట్రేడ్‌ల యందు ఆప్షన్స్ ఇచ్చుకోవాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారిణీలను అభినందించిన జెఎన్‌టియుహెచ్ ప్రిన్సిపల్

రామగిరి-ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్‌లో బాస్కెట్‌బాల్, వాలీబాల్ పోటిల్లో ద్వితీయ బహుమతులు సాదించిన బాలికలను జెఎన్‌టియుహెచ్ మంథని ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీదర్‌రెడ్డిలు అభినందించారు. హుజురాబాద్‌లోని కిట్స్ కళాశాల సిల్వర్ జూబ్లి ఉత్సవాలను పురస్కరించుకొనినిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంజనీరింగ్ కళాశాల స్పోర్ట్స్ ఫెస్ట్‌లో హైద్రాబాద్,వరంగల్,ఖమ్మం,కరీంనగర్,నిట్ కళాశాల లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో నిత్యం ప్రాక్టీసు చేసి విజేతలుగా నిలువాలని ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీదర్‌రెడ్డి లు బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ బంధు ప్రకటించాలి

వేములపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మైనారిటీల అభివృద్ధి సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దళితులకు అందిస్తున్న దళితబంధు పథకాన్ని మైనారిటీలకు మైనారిటీ బంధును ప్రకటించాలని వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సోయల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 నుంచి నేటి వరకు మైనార్టీలకు ఏమాత్రం అభివృద్ధి చేయకపోగా మైనార్టీ కార్పోరేషన్ నుంచి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం అందించే సబ్సిడీ



రుణాలను నిలిపివేశారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మైనార్టీల కోసం మైనార్టీ బంధును ప్రవేశపెట్టాలని కోరారు. ఈసమావేశంలో మైనార్టీ నాయకులు మహ్మద్ అలీ, ముబీన్, సజ్జు, నవీద్, అక్బర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చైతన్య యాత్రను విజయవంతం చేయాలిః రాజారమేష్‌యాదవ్

హాలియా, ప్రభాతవార్త, జూన్ 12:

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించే గిరిజన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధు ఇస్తామని మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌దేనన్నారు. రాష్ట్రంలో 11 లక్షల మంది పోడు భూమి సాగుదారులు ధరఖాస్తు చేసుకుంటే 3 లక్షల మందికి పోడు భూముదారులకు పట్టాపాస్‌బుక్‌లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. వెంటనే అర్హులైన వారికి పాస్‌బుక్‌లను ఇవ్వాలన్నారు. గిరిజన చైతన్య చైతన్య యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, మేరావత్ మునినాయక్, ఐతగోని సతీష్‌గౌడ్, సురేష్, దిలీప్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, కిలారి మురళి, అజ్జు, పీబీ రవి, నకిరేకంటి సైదులు, బొంగరాల ఏసురాజు, నాగరాజు, శర్మ, శ్రీకాంత్, నర్సింహా, సురేష్, సాజిద్, శ్రీకాంత్, మధుగౌడ్, శివకృష్ణ, గౌతమ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజు మృతి బాధాకరం

### దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్

డిండి, జూన్ 12 (ప్రభాతవార్త)



డిండి మండలం బొగ్గులదోన గ్రామానికి చెందిన వేముల రాజు ఇటీవల ఈతకు వెళ్లి ప్రమాదశాత్తు మరణించారు. సోమవారం వేముల రాజు చిత్ర పటానికి దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు మృతి బాధాకరం అని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తండు వెంకటయ్య,సర్పంచ్ తండు కవిత చంద్రయ్య,తండు శ్రీను,మాజీ ఉపసర్పంచి నారోజు వెంకటేశ్వర్లు,గడ్డం వెంకటయ్య,భూతం రవి, పోల్దాస్ వెంకటయ్య కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప దేవాలయ శ్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం

చిట్యాల, జూన్ 12 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం మొదటి అంతస్తు శ్లాబ్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, చందా రవీందర్, వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, పొన్నం లక్ష్మయ్య, పోకల అచ్చాలు, చిట్యాల రవి, పోకల అచ్చాలు, చిట్యాల రవి, రంగ వెంకన్న, జయారపు శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# అవిలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నాగారం 12 (ప్రభాతవార్త



నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మెన్ ఆవుల సతీష్‌యాదవ్ తండ్రి ఆవుల అవిలయ్య ఇటీవల మరణించడంతో సోమవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శేఖర్‌రెడ్డి, దేవాలయ వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాతి మహేష్‌గౌడ్, జంపాల రాజు, మణి, పద్మయ్య, వేల్పుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, జూన్ 12:



గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కే రన్‌ని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఎంతో ఉన్నదని, కష్టపడే వారికి వెన్నుదన్నుగా నిలిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టించే విధంగా దోహదపడుతుందన్నారు. అనంతరం 2కే రన్‌లో విజేతలైన వారికి మెమెంటో,, మెడల్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీటీసీ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, నల్లగొండ సుధాకర్, సిఐ గాంధీనాయక్, బీసన్న, ఎస్.ఐలు, క్రాంతికుమార్, శోభన్‌బాబు, పరమేష్, అయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, విద్యార్థులు, యువకులు, పోలీస్ శాఖ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ లెఫ్టినెంట్ కమాండర్ భార్య ఆత్మహత్య

తుర్కపల్లి (ప్రభాతవార్త):

ఆర్మీ లఫ్టినెంట్ కమాండర్ భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మిర్యాల గణేశ్ ఆర్మీలో లెఫ్టినెంట్ కమాండర్‌గా గుజరాత్ రాష్ట్రంలో పనిచేస్తున్నాడు. భార్య మహేశ్వరి(36), కుమారుడు జశ్వంత్, తల్లి పోషమ్మ ఉన్నారు. గణేశ్ నెలరోజులపాటు కుటుంబ సభ్యులతో



సెలవులు గడిపి పది రోజుల క్రితమే విధుల్లో చేరేందుకు గుజరాత్ వెళ్లాడు. ఈయన తల్లి పోషమ్మ కూడా ఇటీవల సైనికి పూరిలో ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి వెళ్లింది. మహేశ్వరి కుమారుడితో కలిసి మాధాపూర్‌లో ఉంటుంది. ఆదివారం సంత జరుగుతుండడంతో కుమారుడు కూరగాయలు తెచ్చేందుకు వెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహేశ్వరి కుమారుడు వచ్చే సరికి ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మహేశ్వరికి కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక చికిత్స పొందుతోంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మానసిక సమస్యలను తట్టుకోలేకనే తన తల్లి ఆత్మహత్య చేసుకుందని జశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ మొసయ్య తెలిపారు.

## ఉన్నతమైన పౌరులుగా ఎదగాలి: ఎస్ఎంసి చైర్మన్

రాజాపేట (ప్రభాతవార్త):



మండలంలోని కుర్రారం పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకములు, యూనిఫాంల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదుపాయం ఉపయోగించుకొని విద్యార్థులందరూ కూడా ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని, అప్పుడే ప్రభుత్వం కల్పిస్తునటువంటి ఈ అవకాశానికి అర్థం ఉంటుందని ఎస్ఎంసి చైర్మన్ భూపతి యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు బి.పరమేష్, ఉపాధ్యాయులు బి.కరుణ, ఎస్.రాజు, వి.లక్ష్మీ సామ్రాజ్యం, ఈ.సుజాత, కే.కళ్యాణి, పాఠశాల సిబ్బంది, మేడి శ్రీనివాస్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఎల్ఆర్

వేములపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త



వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన పానుగుండ్ల రామారావు మాధవి కుమార్తె పానుగుండ్ల అన్నపూర్ణ వివాహవేడుకలో మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, ఎస్‌సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, రావు ఎల్లారెడ్డి, భరత్, వినయ్ కుమార్; ముత్యాల రవి, పేరపాక సతీష్, దైద గిరి, గంట నర స్వయ్య, ముత్యాల సతీష్; పానుగుండ్ల హరిప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ కోసమే బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల పరిశీలన

## -సర్దార్ రవీందర్‌సింగ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్

*కరీంనగర్‌టౌన్, ప్రభాత వార్త :*

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ తను ఎంపీగా గెలిచిన నాలుగు సంవత్సరాల తరువాత స్మార్ట్ సిటీ పనులు ఆయనకు గుర్తుకొచ్చాయని, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల బాట పట్టారని స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ఇన్ని రోజులు ఎందుకు బండి సంజయ్ ఎందుకు సదర్శించలేదని, బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని, కరీంనగర్‌లో స్మార్ట్ సిటీ పనుల వైపు వారెప్పుడు తొంగి కూడా చూడలేదని, వారు పార్లమెంట్ సభ్యుడు హోదాలో స్మార్ట్ సిటీ పనుల విషయంలో ఎక్కడ కూడా రివ్యూలు తీసుకున్నదాఖలాలు లేవని, టవర్ సర్కిట్ వ్యాపారులు వారికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నా తీసుకున్న చర్యలు మాత్రం శూన్యమని వారన్నారు. వారు స్మార్ట్ సిటీ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా బండి సంజయ్ పూర్తిగా విఫలం చెందారని అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా హోదాలో బండి సంయ్ ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని, ఎండీగా నగరపాలక సంస్థ కమీషనర్, అడ్వైజరీ కమిటీ చైర్మన్‌ఘా వీరిద్దరూ కూడా కుమ్మక్కై స్మార్ట్ సిటీ పనులను గాలికి వదిలేశారని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా స్మార్ట్ సిటీ అడ్వజరీ కమిటీ కమిటీ చైర్మన్‌గా వారు నగరంలో కనీస అభివృద్ధిని కూడా చేయలేకపోయరని, ఎంపీగా నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల కోసం, కోట్ల కోసం మాత్రమే బండి సంజయ్ టవర్ సర్కిల్‌లో స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ఏరియాలను వారు సందర్శించారు. స్మార్ట్ సిటీ జాబితాలో కరీంనగర్ నగరాన్ని చేర్చడం కోసం అప్పుడున్న పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ అదేవిధంగా మేయర్‌గా నేను నగర ప్రజలందరిని కలుపుకుని తీవ్ర ప్రయ్నతం చేసి స్మార్ట్ సిటీని సాధించుకున్నాం కానీ బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించిన తరువాత వారు ఒక్క రోజు కూడా స్మార్ట్ సిటీ పనుల పైన ఒకటి కూడా సమీక్ష చేయలేదని, వారు ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పనులు చేస్తున్న పట్టించుకోలేదని, కేవలం డబ్బుల మీదనే ఆశాలు పెట్టుకుని వారు ఇచ్చే లాలూచీకి ఆశపడి బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనులను గాలికి వదిలేశారని, ఇప్పుడు మళ్ళీ ఎన్నికలు



వస్తున్న సందర్భంలో బండి సంజయ్‌ని ప్రజలు ఎలాగో నమ్మరని డివిజన్ సందర్శ అని పనులను నయా నాటకాలకు బండి సంజయ్ తెర లేపారని, రానున్న ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని, బండి సంజయ్‌ను ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ కరీంనగర్‌లో అన్నారు. అదేవిధంగా 51 డివిజన్‌లో డ్రైనేజీలో నుండి మురికి నీరు రోడ్డుపైకి రావడాన్ని పరిశీలించడం జరిగిందని, స్మార్ట్ సిటీ పనులలో డ్రైనేజీలలో నిర్మాణం ప్రణాళిక బద్ధంగా జరగలేదని, డ్రైనేజీలు కట్టకుండానే రోడ్డుల నిర్మాణం చేయడం వలన డ్రైనేజీలన్ని కూడా పొంగి పొర్లుతున్నాయని, దాని ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత లేకుండా స్మార్ట్ సిటీ పనులను చేపట్టి బిల్లులు దొబ్బారని వారన్నారు. నగరంలో స్మార్ట్ సిటీ పనులలో ఎక్కడ కూడా నాణ్యత లేదని, ఏసీబీ అధికారులు కానీ ఇతర దర్యాప్తు సంస్థలు కానీ ఈ స్మార్ట్ సిటీ పనుల మీద విచారణ జరిపించాలని కోరుతానని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. వారి వెంట టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పెండ్యాల మహేష్, కేమసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిగా ఎన్.భీమ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ ఉత్తర్వుల మేరకు సోమవారం జగిత్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిగా ఎన్.భీమ్‌కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలపై ప్రజలకు తెలియజేసే విధంగా ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని డిపిఆర్‌వోను ఆదేశించారు.

# మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మల్లయ్య

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సంఘం అధ్యక్షులుగా ముత్యంపేట గ్రామానికి చెందిన ముల్క మల్లయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు వీరబత్తిని ప్రసాద్, కస్తూరి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శశాంక్, ప్రధాన సలహదారులుగా కుండబత్తిని గంగాధర్, సహాయ కార్యదర్శిగా వీరపత్తిని గంగాధర్, కోశాధికారిగా బొమ్మకంటి గంగాధర్, సహాయ కార్యదర్శి భూదారపు గంగమల్లు, మరో 9 మందిని సలహదారులుగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు మల్లయ్య తెలిపారు.

# పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 22 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్, గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ



చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత పిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పురుగుల మందు పిచికారితో చెరువులోని 5 టన్నుల చేపలు మృతి



*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లోని నరసప్ప చెరువులో పురుగుల మందు పిచికారితో ఐదు టన్నుల చాపలు సుమారు రూ.25లక్షలు విలువ గల మృతిచెందాయి. నరసప్ప చెరువు పక్కన అదే గ్రామానికి చెందిన కొండమడుగు రామచంద్రం అనే వ్యక్తి చాపల చెరువు నూతనంగ ఏర్పాటు చేయగా అందులో పెరిగిన గుర్రపు డెక్కకు కోసం డ్రోన్ సహాయంతో పురుగుల మందు పిచికారి చేయగా ఆ పురుగుల మందు పూర్తిగా నరసప్ప చెరువులో గాలి ద్వారా వ్యాపించడంతో నీటిలో కలిసి చాపలు మృతిచెందాయి. సదరు వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఎంపిపి శరత్ రావు ఆధ్వర్యంలో కెసిఆర్, కెటిఆర్‌లకు వికలాంగుల కృతజ్ఞత సభ

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

వికలాంగులకు అందించే పెన్షన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ వెయ్యి రూపాయలు పెంచడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని ఎఎంఆర్ గార్డెన్‌లో ఎంపిపి జనగామ శరత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు వికలాంగుల తరుపున కృతజ్ఞతా సభకు మండలంలోని వికలాంగులంతా స్వచ్ఛందంగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యక్తలు, ప్రజాప్రతినిధులు మాట్లాడిన అనంతరం మాట్లాడిన కొందరు వికలాంగులు తెలంగాణ రాక ముందు మా బ్రతుకులు ఎట్లుండే... వచ్చాక ఏ విధంగా ఉందనేది వారి అనుభవాల్లో చెప్పుకుంటూ ఆనంద బాష్పాలు రాల్చారు. వికలాంగులుగా మా ఇంట్లో మమ్మల్ని చిన్న చూపు చూసే రోజుల్లో సిఎం కెసిఆర్ మాకు మూడు వేల ఒక వంద పదహారు రూపాయలు ఇచ్చి మా ఆత్మగౌరవాన్ని పెంచితే ముఖ్యమంత్రి తనయుడు కెటిఆర్ పుట్టిన రోజు సందర్భంగా వృథా ఖర్చులు పెట్టవద్దు పేద వారిని ఆదుకోండి అని పిలుపునిస్తే గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట ఎంపిపి శరత్ రావు మండలంలోని వికలాంగులను గుర్తించి వారికి మూడు చక్రాల వాహనాలను అందించి ఎవరికి అవసరం లేకుండా మా పనులు మేము చేసుకునే అవకాశం కల్పించారని, ఈ రోజు సిఎం కెసిఆర్ పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచగానే ఎంతో సంబరపడి ధన్యవాదాలు తెలిపే అవకాశం వస్తే బాగుండు అనుకునే లోపే శరత్ రావు సారథ్యంలో మా వికలాంగుల తరుపున వేదికను ఏర్పాటు చేసి కడుపు నిండా భోజనం పెట్టి సిఎంకు, కెటిఆర్‌కు కృతజ్ఞతలు చెప్పుకునే అవకాశం కల్పించినందుకు వికలాంగులందరి తరుపు శరత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపిపి శరత్ రావు మాట్లాడుతూ వికలాంగులు ఎవ్వరు కూడా చిన్న చూపుకు, అణిచివేతకు గురి కావద్దనే ఆలోచనతో కెసిఆర్ వికలాంగులకు పెన్షన్ ఏర్పాటు చేశారని, దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఇస్తున్నామని, ఇంట్లో అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు కానీ తెలంగాణ ప్రజల కష్ట సుఖాలు తెలిసిన కెసిఆర్ ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో అది చేస్తారని, అందుకు నిదర్శనం నేడు తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ తోపాటు అనేక సంక్షేమ పథకాలు ఎవరూ అడిగినవి కాదని, ప్రజల బాగోగులు ఎప్పుడు ఆలోచించే కెసిఆర్‌కు తట్టిన ఆలోచనలేనని, ఇప్పుడు కూడా వికలాంగుల పెన్షన్ పెంచమని ఎవరూ అడగలేదని, మారిన కాలానికి అనుగుణంగా వారి ఖర్చులను, ఇబ్బందులను గుర్తించి పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచుతూ స్వయంగా వారే ప్రకటించడం గొప్ప విషయమని, ఇందుకు కెసిఆర్ ప్రభుత్వానికి మనమెప్పుడూ రుణపడి ఉండాలని అన్నారు. తదుపరి వికలాంగులతో కలిసి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు శాదుల్ హుస్సేన్, ఆప్షన్ సభ్యులు సర్వర్ ఫాషా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఖ్యాతిని చాటి చెప్పేలా దశాబ్ది వేడుకలు





## - జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ఖ్యాతిని చాటి చెప్పేలా దశాబ్ది వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో నేతన్న చౌక్ నుండి బతుకమ్మ ఘట్ వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పదేండ్లలలో సాధించిన ప్రగతిని దేశ నలుమూలలా తెలియజేసేలా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సిఎం కేసిఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయమం, చేయడం ముఖ్యమని అన్నారు. యువత మానసికంగా శారీరకంగా దృడంగా ఉండడానికి వాకింగ్ , వ్యాయమం, యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడల మానసిక ఉల్లాసం కలిగిస్తాయని శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ అందనిరి ఫిట్ నెస్ చాలా ముఖ్యమని తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పండుగ వాతవరణంలో ఘనంగా నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలకు విద్యార్థులకు కలెక్టర్ అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ దశాబ్ది వేడుకల స్పూర్తితో మరో దశాబ్ది కాలనికి ప్రణాళిక వేసుకొవచ్చని తెలిపారు. వ్యాయమం చేయడం ద్వారా ప్రతి ఒక్కరు మానసిక శారీరక పిట్ నెస్ కలుగుతుందని అన్నారు. 2 కే రన్‌లో పాల్గొన్న వారందరికి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గుడూరి ప్రవిణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య, 17బెటాలియం ఇంచార్జి కమాండెంట్ జయరాజు, జిల్ల యువజన క్రీడా శాఖ అధికారి ఉపేందర్, అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారధి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, రజినికాంత్, ఎస్ఐలు పాల్గొన్నారు.

# భాదితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

## - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల వద్ద నుండి తీసుకున్న ఫిర్యాదులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్‌డే నిర్వహించుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుండి 14 ఫిర్యాదులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బాదితులకు సత్వర న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. వివిద ప్రాంతల పోలీస్ సేష్టన్ పరిదిలోని సమస్యలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు పోన్ చేసి బాదితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూతగదలు, అస్థి తగదాలు విషయంలో చట్ట ప్రకారం నిబందనలకు అనుగుణంగా నడుచుకుంటు బాదితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ప్రతి సోమవారం ఉదయం 10.00గంటల నుండి 3గంటల వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు.



# గుండేటి రాజుకు కళావిశిష్ట పురస్కారం

## - పురస్కారం అందించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాలకు చెందిన కళాకారుడు కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజుకు ప్రభుత్వం తరుపున పురస్కారం అందుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాలకు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజును కళా విశిష్ట పురస్కారంతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌లు సన్మానించారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. గుండేటి రాజుకు పురస్కారం రావడం పట్ల జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, బుశారపు శ్రీనివాస్‌గౌడ్, సంకోజి వెంకటరమణ, దండే గోవర్థన్, గాజుల నగేష్, అభి, మిష్టర్ తెలంగాణ షావేర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# తుది మెరిట్ జాబితా ప్రదర్శన

## - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని డయాగ్నోస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తుది జాబితా రూపొందించామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో గత తెలంగాణ దయాగ్నోస్టిక్ డిస్ట్రిక్ట్ హబ్‌లో ఖాళీగా ఉన్న పాథాలజిస్ట్, ల్యాబ్ మెనేజర్, రేడియో గ్రాఫర్ పోస్టులకు, జిల్లాలో గల తెలంగాణ వైద్య విధానల పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (జనరల్ మెడిసిన్), సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను తాత్కలిక ప్రాతిపదికన భర్తీ కోసం ఏ ప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసి మే 17న ఇంటర్వ్యూ నిర్వహించామని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, తుది జాబితాను జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయం, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని, తుది జాబితా జిల్లా వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటుందని డాక్టర్ శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# కరీంనగర్ డెయిరీ పురోగతిపై మాత్రమే బీజేపీ ప్రతినిధులు చర్చించారు

## - కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు

**కరీంనగర్, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ డెయిరీ పురోగతిపై మాత్రమే బిజేపీ ప్రతినిధులు చర్చించారని, ఈ సమావేశంలో ఏలాంటి రాజకీయాలు చర్చకు రాలేదని, రాజకీయాలకు ఆస్కారం లేదని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్, బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సహా బిజేపీ నేతలు ఆదివారం తన పుట్టి రోజు సందర్భంగా తనను కలిసి శుభాకాంక్షలు తెలిపారని, కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీ.హెచ్ రాజేశ్వరరావు స్పష్టం చేశారని, తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ డెయిరీ సాధించిన ప్రగతిపై మాత్రమే చర్చించారు. సోమవారం నాడు డెయిరీ చైర్మన్ రాజకీయాల గురించి చర్చించినట్లు పత్రికలలో వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండించారు. మీడియా కథనాలను ఖండిస్తూ వివిధ రంగాలలో రాణిస్తున్న విజయవంతమైన పారిశ్రామిక వేత్తలను కలవడానికి, వారితో సంభాషించడానికి దేశవ్యాప్తంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాత్రమే బిజేపీ ప్రతినిధి బృందం తనను కలిసిందని సీ.హెచ్.రాజేశ్వరరావు స్పష్టం చేశారు. గత 25 ఏళ్ళలో కరీంనగర్ డెయిరీ చేసిన అభివృద్ధిని బిజేపీ నేతలకు వివరించినట్లు చెప్పారు. రోజుకు 12వేల లీటర్ల నుండి 2 లక్షల లీటర్ల పాల సేకరణ, 4 వేల లీటర్ల నుండి 2 లక్షల లీటర్‌లకు విక్రయాలు, వ్యాపార కార్యకలాపాల విస్తరణలో సాధించిన ప్రగతిని వారికి వివరించారు. పాల ఉత్పత్తి చేసే రైతుల కోసం చేపట్టి సంక్షేమ కార్యక్రమాల గురించి వారికి అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ మరియు క్రమమైన ఆదాయ వనరుగా డెయిరీ యూనిట్లను చేపట్టేలా వారిని ప్రోత్సహించారని, డెయిరీ చైర్మన్ డెయిరీలోని వివిధ పాల ఉత్పత్తుల గురించి చూడా తెలియజేసి, వాటిలో కొన్నింటిని రుచి చూపించారు. డెయిరీకి ప్రభుత్వ మద్దతుపై బిజేపీ అడుగగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి పశువుల కొనుగోలుకు 50 శాతం నుండి 75 శాతం వరకు సబ్సీడీ అందిస్తున్నారని డెయిరీ చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో పాల ఉత్పత్తిని ప్రోత్సహించినందుకు ప్రభుత్వం దళిత బంధు పథకం క్రింద లబ్దిదారులకు పాడి పశువులను పంపిణీ చేసిందని, అన్నిటికంటే మించి రాష్ట్ర ప్రభుత్వం పాలను ఉత్పత్తి చేసే ప్రతి రైతుకు లీటర్‌కు రూ.4 ప్రోత్సాహంక కూడా ప్రకటించిందని అన్నారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో రోజుకు 3 లక్షల లీటర్‌ల పాలను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మెగా డెయిరీ ప్రాజెక్టును కూడా మంజూరు చేసిందని తెలిపారు. అలాగే రూ.60 కోట్లతో వస్తున్న మెగా డెయిరీ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం రూ.10 కోట్ల సబ్సీడీ అందించిందని తెలిపారు. మీడియాలో వచ్చిన రాజకీయాల గురించి బిజేపీ నేతలు చర్చించలేదని స్పష్టం చేసిన ఆయన కేంద్రంలో గత 9 ఏండ్లుగా పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన విజయాలపై బిజేపీ ప్రతినిధి బృందం తనకు పుస్తకాన్ని ఇచ్చిందని అన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం,
హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం
కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364